TIMES OF VARTHA (25-02-24)FFF_times of varha main (13-2).qxd 2/25/2024 6:02 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 25 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 231 | పేజీలు 09 | వెల : 6/-

మేడారం జాతర విజయవంతం

- నేటివరకు భక్తులు వస్ఊతనే ఉంటారు
- అధికారులు కూడా ఇక్కడే ఉంటారు
- తక్కువ సమయంలో విజయవంతం చేశాం
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క

ములుగు,ఫిబ్రవరి24 : మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియ నుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు. చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంత మైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారని అంచనా. తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు దాదాపు 20 లక్షల మంది భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారని భావిస్తున్నారు. అడవి బిడ్డల జాతరలో అన్నీ తానై నిర్వహించిన మంత్రి సీతక్క జాతర సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చివరిరోజు సమ్మక్క, సారలమ్మలు వన ప్రవేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వెల్లువలా తరలివచ్చి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడి మరీ అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకురావడంతో మేడారంలో మహాజాతర ప్రధాన ఘట్టం ఆవిష్కృతమవుతుంది. ములుగు జిల్లా మేడారానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో మిగతా 9లో..

ధరణిపై కమిటీ వేయండి

- సరైన సూచనలను పరిగణనలోకి తీసుకోండి
- పెండింగ్ దరఖాస్తుల పరిష్కరించండి
- రాష్ట్రవ్యాప్తంగా 2.45 లక్షల పెండింగ్ కేసులు
- అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- ధరణిపై సీఎం రేవంత్ రివ్యూ సమావేశం
- ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయి
- ముఖ్యమంత్రికి ధరణి కమిటీ నివేదిక

వివరాలు 9లో..

సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం

- యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల వేగవంతం
- జాప్యం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వైటీపీఎస్ ఉన్నతాధికారులతో మంత్రులు సమీక్ష

వివరాలు 9లో..

ఢిల్లీ, గుజరాత్‌లలో ఆప్ కాంగ్రెస్ ఒప్పందం

- ఢిల్లీలో 3 సీట్లకు కాంగ్రెస్ పోటీ
- గుజరాత్‌లో ఆప్‌కు రెండు సీటు కేటయింపు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 : ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్)ల మధ్య సీట్ల పంపిణీ ఖాయమైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం కూడా పూర్తయిందని ఆ పార్టీ నేతలు శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. పొత్తులో భాగంగా ఢిల్లీలోని 7 సీట్లలో నాలుగింటిలో ఆప్, మూడింటిలో కాంగ్రెస్ పోటీ చేయనుంది.న్యూఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, తూర్పు ఢిల్లీల్లో ఆప్ పోటీ చేయనుండగా చాందినీ చౌక్, నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. 2014,2019 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా బీజేపీ ఢిల్లీలోని మొత్తం ఏడు సీట్లను కైవసం చేసుకోవడం విశేషం. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కొన్ని సీట్లను ఆప్‌కు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే చెప్పింది.ఇందులో భాగంగా హర్యానాలో ఒకటి, గుజరాత్‌లో రెండు సీట్ల నుంచి కూడా పొత్తులో భాగంగా ఆప్‌కు కాంగ్రెస్ ఆఫర్ చేసింది. ఈ వారంలోనే ఇండియా కూటమిలోని మరో ప్రధాన పార్టీ సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో కాంగ్రెస్ సీట్ల పంపకం ఖరారైన విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా యూపీలో ఎస్పీ 63, కాంగ్రెస్ 17 చోట్ల పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. అయితే కూటమిలోని మరో పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ మాత్రం పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 42 సీట్లలో తామే పోటీ చేస్తామని చెబుతుండడం ఇండియా కూటమి నేతలను కలవరానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్షాల ఇండియా కూటమిలో భాగంగా పలు రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే.. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీతో సీట్ల సర్దుబాలు కొలిక్కి వచ్చిన విషయం తెలిసిందే. అదే విధంగా గురుజరాత్‌లో మిగతా 9లో..

టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి24 : తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ 2024 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభమైంది. తెలంగాణ పీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్ష 2024 మే, జూన్‌లో జరిగే అవకాశం ఉంది. టీఎస్పీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్ 2024 కోసం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ రిక్రూట్‌మెంట్ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియను కమిషన్ ప్రారంభించింది.డిప్యూటీ కలెక్టర్, జిల్లా

మిగతా 9లో..

కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

- ఛత్తీస్‌ఘడ్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఘాటుగా విమర్శలు చేసిన ప్రధాని మోడీ

రాయ్‌పుర్,ఫిబ్రవరి24 : కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి, బుజ్జగిం పులకు కేరాఫ్ అని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని తూర్పారబట్టారు. ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేద న్నారు. విక్షిత్ భారత్, విక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా మోదీ రాయ్ పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. మిగతా 9లో..

ఇందిరమ్మ రాజ్యం అంటే దాడులా

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణలు

హైదరాబాద్,ఫిబ్రవరి24 : తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొన సాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చి ంది.. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండి పడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'జర్నలిస్ట్ శంకర్‌పైన దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారు. సాయి రామ్ రెడ్డి హస్తినాపురం కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కి చెందిన అనుచరుడు. పథకం ప్రకారం శంకర్‌ను చంపాలని చూశారు. గొడవపడినట్టు ఇద్దరు మహిళలను పెట్టి పథకం ప్రకారం చేశారు. పాశవికంగా శంకర్‌పై దాడి జరిగింది. ఈ దాడిని అందరూ ఖండించాలి. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?. అక్షరంతో ప్రశ్నిస్తే అయుధంతో దాడులు చేస్తారా?. హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్య మా?'అని బాల్క సుమన్ ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన లాగా లేదు, మిగతా 9లో..

బీజేపీ సొంతగా 370 సీట్లు సాధించలేదు

- వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్
- ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 : లోక్‌సభ ఎన్నికలు ముంచుకువస్తున్నాయి. వచ్చే నెలలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే బీజేపీ మరోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఈసారి బీజేపీనే స్వతహాగా 370 సీట్లను సాధిస్తుందని, ఎన్డీయే కూటమి 400కి మించి సీట్లను గెలుస్తుందని ప్రధాని మోడీతో పాటు కేంద్ర నాయకత్వం చెబుతోంది.ఇదిలా ఉంటే ఓ జాతీయ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 370 సీట్ల సంఖ్య కేవలం పార్టీ కార్యకర్తలకు బీజేపీ నిర్దేశించిన మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-02-2024

ఉద్యోగుల పిఆర్సి, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రికి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్సి తోపాటు పెండింగ్ లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన ఐటి శాఖ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ఆర్ అండ్ బి వసతి గృహంలో టీఎన్జీవోస్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఉద్యోగులకు సంబంధించిన పిఆర్సి, పెండింగ్ సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించుటకు కృషి చేయాలని మంత్రిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన గౌరవ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఎంప్లాయ్స్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో నిస్సహాయస్థితిలో ఉన్నాం...మాకు న్యాయం చేయండి

రిజిస్టర్డ్ ప్లాట్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మా ప్లాట్స్ ఇతరులకు కట్టబెట్టి లాభం పొందాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఆవేదన వెలిబుచ్చిన పంచాయత్ రాజ్ టీచర్స్ కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రిటైర్డ్ ఉపాధ్యాయుల రిజిస్టర్డ్ ప్లాట్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత పంచాయతీ రాజ్ టీచర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు ఎం.రాజేశ్వర్ రెడ్డి అన్నారు.పంచాయత్ రాజ్ టీచర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నిజామాబాద్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.కిష్టయ్య,ఎం.గంగాధర్,డైరెక్టర్ ఎం.రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. 1991-92 లో సొసైటీ వారు ఇతర భూములతో పాటు 171 సర్వే నంబర్ లో 8 ఎకరాల ఐదు గంటల భూమిని మా సంస్థ తరుపున రిజిస్టర్ చేసుకున్నామని అన్నారు. 81, 86 సంవత్సరంలో 32 ఎకరాల భూమి వివిధ సర్వే నంబర్ లలో

ఎడమ వైపు గిరిరాజ్ కలశాల, కుడి వైపు ఉన్న భూమిని మా సంస్థ కొనుగోలు జరిగిందని, పార్ట్ 1 ఏ లో 50 ప్లాట్లు, పార్ట్ ఏ 1లో 115 ప్లాట్లు,పార్ట్ బీ లో 185 ప్లాట్లు, సీ లో 31 ప్లాట్లు మొత్తం 384 ప్లాట్లు ఉన్నాయని అన్నారు. భూమిని విభజించి డ్రా ద్వారా డబ్బులు చెల్లించిన వారికి ప్లాట్స్ రిజిస్టర్ చేశామన్నారు.171 సర్వే నంబర్‌లో మొత్తం 13 ఎకరాల 35 గుంటల భూమిని ఉందని, అందులో నాలుగు ఎకరాల మూడు గుంటల భూమి ప్రభుత్వ భూమి ఉందని,9 ఎకరాల 34 గంటల భూమి శ్రీ రాములు తండ్రి నర్సింలుకు చెందినది కాగ 8 ఎకరాల ఐదు గంటల భూమిని రిటైర్డ్ ఉద్యోగులం అయిన మేము కొనుగోలు చేశామని అన్నారు. అందులో అరు ఎకరాల ఎనిమిది గంటల భూమిలో 185 ప్లాట్స్ చేశామని,అందులో 45 నుంచి 50 ప్లాట్స్ ఆక్రమించడం, కబ్జా చేయడం జరిగిందని అన్నారు. 1992 లో లేఔట్ చేయబడిన ఎల్ పి నంబర్ 89/92 గల మా ప్లాట్స్ లలో టీన్ షేడ్స్ వేసుకొని మమ్మల్ని అక్కడికి రానివ్వడం లేదని వెళ్ళితే మాపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. మహిళలను మా పైకి ఉసిగొలిపి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.అందరం కూడా రిటైర్డ్ అయిన ఉద్యోగులం,ముసలి వయసులో ఉన్న నిస్సహాయ స్థితిలో ఉన్న వాళ్ళమని,మా ఫ్లాట్ లను కబ్జా చేసిన విషయమై జిల్లా కలెక్టర్ కు,పోలీస్ కమిషనర్ కు,మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సైతం కలిసి మా అవేదన వ్యక్తం చేశామని అన్నారు.నెల క్రితం ఇన్స్పెక్షన్ అధికారులు వచ్చి చూశారని కానీ ఇప్పటికీ మాకు న్యాయం జరగ లేదన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులైన మేము అందరం కూడా ఎంతో కష్టపడి కూడా ఖర్చు పెట్టుకున్న డబ్బులతో కొనుక్కోవడం జరిగిందన్నారు.అక్కడికి వెళ్లినప్పుడు మాకు మల్యాల గోవర్ధన్,నూర్జహాన్,కృష్ణ,రమేష్ బాబు పలుమార్లు కనిపించడం జరిగిందన్నారు.ప్రజలకు,సమాజానికి సేవ చేస్తున్నామని ముసుగులో మా ప్లాట్లను కొందరు ఆక్రమించాలని, వేరే వారికి కట్టబెట్టాలని చూస్తున్న వారిపై విచారణ జరిపి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు ఏ. కిష్టయ్య, సెక్రటరీ ఎం.గంగాధర్, కోశాధికారి కె.భాగేందర్,ఉపాధ్యక్షుడు టీ.తారా చౌదరి, మాజీ సెక్రటరీ పి.భోజ గౌడ్, డైరెక్టర్లు ఏం.రాజేశ్వర్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, వసంతరావు, ఎల్లా గౌడ్,రాజేశ్వరి,దయ శంకర్,సంతోష్ రావు పాల్గొన్నారు.

25 నుంచి మార్కండేయ జీవద్వజ ప్రాణప్రతిష్ట మహోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో ఈ నెల 25 నుంచి 29 వరకు శ్రీ భక్త మార్కండేయ సహిత శివపంచాయతన నవగ్రహ దేవాలయ త్రితల రాజగోపుర కలశ జీవద్వజ ప్రాణప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్టు నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య అన్నారు. శనివారం మార్కండేయ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25న మహాగణపతి పూజ, పుణ్యహ వచనం, అఖండ దీపారాధన, వాస్తు హోమం, గణపతి హోమం కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదే రోజు సాయంత్రం నదీ జలాలు, విగ్రహ కలశాల ఊరేగింపు, జలాధివాసం జరుగుతాయన్నారు. 26న ఉదయం 9 నుంచి స్థాపిత దేవతా హోమములు, యంత్ర న్యాసము కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 27న చండీహోమం, రుద్రహోమములు, 28న స్థాపిత దేవతా హోమములు ఉంటాయన్నారు. 29న యంత్ర స్థాపన గ్రహ ధ్వజ త్రితల రాజగోపుర శిఖర ప్రతిష్టాపన, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి శాంతి కల్యాణం కార్యక్రమాలు జరుగుతాయని నర్సయ్య వివరించారు. ఐదు రోజుల పాటు మహా అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీ జగద్గురు శంకరాచార్యులు విద్యారణ్య భారతి స్వామి కరకమలములచే ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన వివరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్లం హన్మాండ్లు, నగర సంఘ బాధ్యులు గంట్యాల వెంకట్ నర్సయ్య, దాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, మందిర కమిటీ చైర్మెన్ దేవదాస్, సిలివేరి శంకర్, చింతల

గంగాదాస్, తుమ్మ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సీసి రోడ్డు పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల నిమిత్తం గ్రామంలో సీసి రోడ్డు పనులకు పది లక్షల రూపాయల ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు కేటాయించడంతో శనివారం రోజు గ్రామంలో పనులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల యూత్ అధ్యక్షులు సల్మాన్,మండల నాయ కులు ఎర్ర ప్రణీత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీరయ్య,ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ గౌడ్, దాకాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సమితి కార్యదర్శి బానోత్ రఘురాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి కార్యదర్శి బానోత్ రఘురాం ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.ఈనెల 28 నుంచి మార్చ్ 19 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఇంటర్ పరీక్షలలో మొదటి,రెండవ సంవత్సరాలకు సంబంధించి సుమారు వేలాదిమంది విద్యార్థులు హాజరవుతున్నారని,పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీ యింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రంల వద్ద సీసీ టీవీ కెమె రాలను ఏర్పాటు చేయాలన్నారు.సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేయాలి అన్నారు.పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంనిదే అన్నారు.ఒక్కొక్క పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎం లను,పరీక్ష హాల్ వద్ద మంచినీటి సౌకర్యం,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు,మౌలిక సదుపాయాలు కల్పి ంచాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ,విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ,నాయకులు పవన్ కళ్యాణ్,వంశీ,రోహిత్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో బీసీ కాలనీ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి మంజూరైన సిసి రోడ్లకు బూర పరుశురాం ఇంటి నుండి చంద్రకాని లక్ష్మయ్య ఇంటి వరకుసీసీ రోడ్డు నిర్మాణం కు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ.కోవూరు పూర్ణయ్య,ఎండిఓ రామయ్య, చిన్నమండవ ఎంపీటీసీ నారపోగు యాకోబు.ఈ కార్యక్రమంలో సీతంపేట పంచాయతీ కార్యదర్శి రాజేష్, మాజీ సర్పంచులు నారపోగు కొండలరావు,ఆళ్ల రవీందర్, మాజీ వార్డ్ మెంబర్ షేక్ హుస్సేన్, శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆళ్ల సుధాకర్,వేగ్గళం పాండురంగాచారి,జాల శ్రీను, కప్పల పాండు,బూర బ్రహ్మం ,బూర వెంకటరావు, జాల రమేష్,సారిక బాబురావు,ఆవుల లింగయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, బూర పరుశురాం,కంచర్ల వీరబాబు, చంద్రకాని నాగరాజు గ్రామ స్తులు పాల్గొన్నారు..

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి...

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మార్చి, 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధి కారులతో సమన్వయ సమావేశంను నిర్వ హించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఐదు సంవత్సరముల లోపు 62071 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.మార్చి మూడవ తేదీన పోలియో చుక్కలు వేసేందుకు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టినందున సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయం సాధించాలన్నారు. ప్రధానంగా మురికివాడలు లక్ష్యంగా పెట్టుకోవాలని బస్టాండ్ రైల్వే స్టేషన్ వంటి ప్రధాన కేంద్రాలలో పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పల్స్ పోలియో చుక్కల విశిష్టతపై విస్తృత ప్రచారం చేపట్టాలని గ్రామాలలో పట్టణాలలో ర్యాలీలు నిర్వహించాలని ఫ్లెక్సీల ద్వారా ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మార్చి మూడో తేదీన ఉదయం 7 గంటల నుండి పల్స్ పోలియో కార్యక్రమం మొదలవుతుందని సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా కొన సాగుతుందన్నారు. అంతేగాక పోలియో చుక్కలు వేసేందుకు వైద్య సిబ్బంది మొబైల్ వాహనంలో పర్యటించ నున్నందున పల్స్ పోలియో

చుక్కలు అందని చిన్నారుల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అందుబాటులో లేనివారు మార్చి 4 , 5 తేదీలలో ఇంటింటి సర్వే చేపట్టి చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది పర్యటించనున్నట్లు తెలియ జేశారు. మార్చి ఒకటి నుండి మూడవ తేదీ వరకు నిరంతర విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందే విధంగా సహ కరించాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలో జడ్పీ సీఈవో రమాదేవి జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష మున్సిపల్ కమిషనర్ రవీందర్ విద్యాశాఖ ఏసీఈ అధికారి శ్రీరాములు డివిజనల్ పంచాయతీ అధికారి గంగా భవాని, విద్యుత్ శాఖ ఏడిఈ ఇందిర, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయకుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలకు కంప్యూటర్ల బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

శనివారం. (24) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోచంపాడు మనోహర్ పంతులు ట్రస్ట్ వారిచే ఏడు కంప్యూటర్లు పాఠశాలకు బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి ట్రస్టు నిర్వాహకులు శ్రీ మనోహర్ పోచంపాడు గారి వారి సతీమణి మరియు వారి కుమారుడు శ్రీ అనంత్ హైదరాబాద్ వారి బృందం కుమారి భాగ్య హైదరాబాద్ ఆమె జాన్ కంపెనీ) శ్రీ ఆనిఫ్ హైదరాబాద్) శ్రీ దినేష్ సాఫ్ట్వేర్ హైదరాబాద్ అమెజాన్ కంపెనీ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ మనోహర్ ఎస్ ఆర్ ఎస్ పి అధ్యక్షతన ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ గంగారెడ్డి మాజీ ఎస్ఎంఎస్ చైర్మన్ లింభాజీ మాజీ సర్పంచ్ రమేష్ డాక్టర్ వహీద్ అజ్జు గతంలో పాఠశాలలో పనిచేసిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీ వి జి రాజేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొని కంప్యూటర్ రూము ప్రారంభించినారు కుమారి భాగ్య సాఫ్ట్వేర్ అమెజాన్ కంపెనీ, విద్యార్థుల ఉద్దేశించి బాగా చదువుకొని రాబోయే దినాలలో మంచి బావి భారత్ పౌరులుగా పాఠశాల స్థాయి నుండి ఉన్నతమైన స్థాయికి రావాలని నేటి కంప్యూటర్ పరిజ్ఞానము విద్యార్థులకు ఎంతో అవసరమని విద్యార్థుల భవిష్యత్ చిన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతిరోజు పాఠశాలకు వచ్చి క్రమశిక్షణతో పాటు విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గురువు లేనిది ఏ పని కూడా చేయలేవని ప్రతిదానికి గురువు అవసరం విద్యార్థుల ఉద్దేశించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.శ్రీ అనంత్ మరియు దినేష్ విద్యార్థులను ఉద్దేశించి నేటి యువతరానికి కంప్యూటర్ పరిజ్ఞానం చాలా అవసరమని పాఠశాల స్థాయి నుండి తల్లిదండ్రులకు కమ్యూనిటీకి మంచి పేరు ప్రతిష్టలు సమాజంలో ఇలాంటి సేవలు విద్యా వైద్య సామాజిక రంగాల్లో రాబోయే రోజుల్లో సేవలు చేయాలని సుమారు రెండు లక్షల వ్యయంతో కంప్యూటర్లు బహుకరించడం జరిగిందని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హనీఫ్ కుమార్ భాగ్య మనోహర్ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు కంప్యూటర్లు బహుకరించిన సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-02-2024

బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన సబ్ కమిటీ

రైతులతో ముఖాముఖి భేటీ

నిజాం షుగర్స్ తెరిపించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం : మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోని నిజాం చక్కెర కర్మాగారాన్ని శనివారం రాష్ట్ర ఐ.టీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలోని సబ్ కమిటీ సందర్శించింది. నిజాం చక్కెర ఫ్యాక్టరీల పునరుద్ధరణ కోసం క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సబ్ కమిటీని నియమించిన విషయం విదితమే. ఈ మేరకు శనివారం చైర్మన్ శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ సభ్యులైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డితో పాటు స్థానిక నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేష్ రంజన్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు కలిసి బోధన్ లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. కర్మాగారంలోని యంత్రాలను, డిస్టిల్లరీ యూనిట్ తదితర వాటిని పరిశీలించి, ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాల గురించి స్థానిక అధికారులు, నాయకులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. గత 2015 లో లే ఆఫ్ గా ప్రకటించబడి మూతబడిన ఈ ఫ్యాక్టరీని తిరిగి పునరుద్ధరించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం రైతులు, రైతు సంఘాల నాయకులతో ముఖాముఖిగా భేటీ అయిన కమిటీ సభ్యులు, వారి అభిప్రాయాలను సేకరించారు. ఫ్యాక్టరీని తిరిగి తెరిపించాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల రైతులు హర్షం వెలిబుచ్చుతూ, కర్మాగారం పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని కమిటీ దృష్టికి తెచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఫ్యాక్టరీని

తెరిపించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.. మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా సబ్ కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.., ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి నిజాం చక్కర ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి పరిశీలన కోసం సబ్ కమిటీ హాజరుకావడం జరిగిందన్నారు. రైతులు, కార్మికుల శ్రేయస్సు కోసం నిజాం షుగర్స్ ను తప్పనిసరిగా తెరిపించి, లాభాల బాటలో పయనించేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామని భరోసా కల్పించారు. రైతులకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ అభిమతమని, ఫ్యాక్టరీ పునరుద్ధరణతో పరిస్థితులు ఎలా ఉంటాయి, ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలేమిటీ అనే అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని, అవసరమైతే రైతులను హైదరాబాద్ కు కూడా పిలిపించి చర్చిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే వ్యవసాయ, పారిశ్రామిక నిపుణులతోనూ చర్చిస్తున్నామని తెలిపారు. రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పెట్టుబడి సాయం, వడ్డీ లేని రుణం వర్తింపజేసేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని భరోసా కల్పించారు. ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అయితే రైతులు క్షేత్రస్థాయిలో నెలకొని ఉండే వాస్తవ పరిస్థితులను తెలుపుతూ పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. మార్పును చేసి చూపించడమే ప్రభుత్వ ధ్యేయం.. .ప్రజలు కోరుకున్న మార్పును చేసి చూపించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీలలో రెండు హామీలైన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నెల 27 న మరో రెండు హామీలైన రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ఇదే కోవలో రైతులకు ఇతోధికంగా మేలు చేకూర్చాలనే ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అందుబాటులో ఉన్న అన్ని అంశాలను నిశితంగా పరిశీలన జరుపుతోందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు తరహాలోనే జిల్లాలు, ముఖ్య పట్టణాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించే దిశగా ముందుకెళ్తోందన్నారు. దీనివల్ల వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల విస్తృతికి అవకాశం ఏర్పడుతుందని, తద్వారా రైతులతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు మెరుగు పడతాయని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చిన్న పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల స్థాపన కోసం మరో పది రోజుల్లోనే ప్రత్యేక పాలసీని తేనున్నామని మంత్రి వెల్లడించారు. సబ్ కమిటీ భేటీలో నిజాం షుగర్స్ ఎం.డీ డాక్టర్ మక్సూద్, మాజీ ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్ రెడ్డి, ఈరవత్రి అనిల్, మాజీ ఎమ్మెల్సీ అర్కల నర్సారెడ్డి, బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మశరత్ రెడ్డి, ఆర్డీఓ రాజాగౌడ్, రైతులు, రైతు నాయకులు, కార్మికులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిఎంపిఎఫ్ సమస్యల పరిష్కారానికి హామీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

న్యూఢిల్లీలో గత గురువారం నిర్వహించిన సిఎంపిఎఫ్ 180వ ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో బొగ్గు గని కార్మికుల సిఎంపిఎఫ్ కు సంబంధించిన అనేక ముఖ్యమైన సమస్యలపై చర్చించడం జరిగిందని, సమస్యల తక్షణ పరిష్కారం కోసం అధికారులు హామీ ఇచ్చారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సమావేశానికి బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి, ట్రస్టీ బోర్డ్ సభ్యుడు ఆశిష మూర్తి లు పాల్గొని, సిఎంపిఎఫ్ ప్రధాన సమస్యలు, అంశాలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో బొగ్గు గని కార్మికులకు కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు త్వరలో అమలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని, అదేవిధంగా సిఎంపిఎఫ్ లో కొత్త నియామక ప్రక్రియను అనుసరించడంతో సిబ్బందిని పెంచుకోవడానికి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సిఎంపిఎఫ్ అన్ని ప్రాంతీయ కార్యాలయాలను ఆధునికరించడానికి త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మే చివరినాటికి ఆన్లైన్ ప్రక్రియ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉందని సిఎంపిఎఫ్ కమిషనర్ తెలిపారన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్లో ఉన్న సిఎంపిఎఫ్ కేసులను పరిశీలించి, భవిష్యత్తులో సకాలంలో చెల్లింపులకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. పిఎఫ్, పెన్షన్ చట్టాన్ని సవరించడానికి బొగ్గు గని కార్మికులకు భవిష్యత్తులో సౌలభ్యం లభించేలా కమిటీని ఏర్పాటు చేసి, కొత్త చట్టాన్ని రూపొందిస్తామని సమావేశంలో అధికారులు వెల్లడించారన్నారు. జబల్పూర్ లో ఉన్న ఎస్ఈసిఎల్ కంపెనీలోని కొన్ని ప్రాంతాల ఉద్యోగుల సిఎంపిఎఫ్ ఖాతాలను బిలాస్ పూర్ కు బదిలీ చేయడానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారన్నారు. డిహెచ్ఎఫ్ఎల్ కేస్ పై అత్యున్నత చర్యల ప్రక్రియ ప్రారంభమైందని, త్వరలో దోషులకు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారన్నారు. పెన్షన్ స్కీంను సమీక్షించడానికి కమిటీ ఏర్పాటుకు సమావేశంలో అంగీకారం కుదిరిందన్నారు.

మండలంలో విస్తృతంగా వాహన తనిఖీలు

అతి వేగం ప్రమాదాలకు కారణం అవుతుంది

పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జే.ఝాన్సీ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

వాహన దారులు మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని చిన్న గుడూరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జే.ఝాన్సీ అన్నారు. శనివారం చిన్న గూడూరు నుంచి మహబూబాబాద్ ప్రధాన రహదారిలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ఝాన్సీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. వస్తువులు రవాణా చేసే వాహనాలలో మనుషులను ఎక్కించండటం నిషేదమని గూడ్స్ వాహనాలలో మనుషులను రవాణా చేయటం వల్ల వాహన ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉంటాయని వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రయాణం సురక్షితంగా సాగుతుందన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తద్వారా రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. వాహన దారులు తమ వెంట వాహనాలకు సంభందించిన పత్రాలు తీసుకురావాలని అన్నారు. అతి వేగం ప్రమాదాలకు కారణం కావచ్చునని కావున ప్రతి వాహన దారుడు నిర్దేశించిన వేగం కంటే ఎక్కువ వేగంగా వెళ్లరాదని సూచించారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యానికి బానిసలైతే కుటుంబాలు నాశనమవు తాయని తెలిపారు. మద్యం, వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సోమన్న మంగ్యా నాయక్,రాము,నరేష్, ఘఫుర్, సిబ్బంది పాల్గొన్నారు

పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబానికి చేయూత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన అన్వేష్ సూర్య తన పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబానికి చేయుతనందించి మానవత్వం చాటుకున్నారు. పట్టణానికి చెందిన తడబాయిన అనసూర్య నిరుపేద కుటుంబానికి అన్వేష్ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ,అనసూర్య కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు సేవ చేయడానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ముందుంటుందని,గతంలో కరోనా సమయంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించమని,కరోనాతో మృతి చెందిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన సొసైటీ ఆధ్వర్యంలో ఏదో రూపకంగా సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్,నదిపట రాజు,ఎండి జావిద్ పాషా పాల్గొన్నారు.

రక్షణ చర్యల పట్ల సింగరేణి అలసత్వం

ఎస్సిఈయు(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం నిర్వహించాల్సిన రక్షణ సమావేశాలను సరిగ్గా నిర్వహించకపోవడం ,నిర్వహించే సమావేశాలకు కార్మికులు తరపున హాజరైయ్యే ప్రతినిధులు రక్షణ వైఫల్యాలపై యాజమాన్యాన్ని ప్రశ్నించకపోవడం వల్ల రక్షణ చర్యల పట్ల సింగరేణి యాజమాన్యం అలసత్వం వహిస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గెలిచిన సంఘాలను రక్షణ సమావేశాల్లో పెట్టుకోవడం వల్ల యాజమాన్యాన్ని వారు ప్రశ్నించకుండా, కేవలం తమ పైరవీలను మాత్రమే చూసుకునే అవకాశం ఉన్నదని, సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాలకు ఇంకా గుర్తింపు పత్రం యాజమాన్యం ఇవ్వనందున రక్షణ కమిటీ సమావేశాలకు అన్ని యూనియన్లు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని గనులలో ప్రమాదాలు జరుగుతున్న యాజమాన్యం బయటకు రానివ్వకుండా ప్రయత్నం చేస్తున్నదని, ఇటీవల వర్క్ షాప్ లో కార్మికునికి సమ్మక్క జాతర పనులలో నాయకులు, అధికారుల ముందు ప్రమాదం జరిగితే, ప్రమాదం పై ఎవరు మాట్లాడకుండా, ఆ ప్రమాదాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఏరియాలో ఖర్చు తగ్గించుకోవాలని చెబుతున్న యాజమాన్యం వివిధ గనుల నుండి వివిధ డిసిగ్నేషన్ కార్మికులను ముసివేయబోతున్న గనికి డిప్యూటేషన్ పై పంపడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా గెలిచిన సంఘాలు పైరవీలకు స్వస్తి పలికి, కార్మిక హక్కులకై యాజమాన్యంపై పోరాడుతూ, కార్మిక వర్గానికి అండగా ఉండాలని సూచించారు.

మందుబాబులకు అడ్డాగా పల్లె ప్రకృతి వనం

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం మందుబాబులకు అడ్డగా మారింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పల్లె ప్రకృతి వనాలు మందు బాబులకు అడ్డాలుగా మారుతున్నాయి. పల్లెలను దేశానికి పట్టు కొమ్మలుగా తీర్చిదిద్దాలనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి అధికారుల, నిర్లక్ష్యంతో లక్షల రూపాయల ప్రభుత్వం సొమ్ము దుర్వినియోగం పాలవుతోంది. పల్లెలు బాగుంటేనే ప్రజలు, దేశాలు బాగుంటాయనే ఉద్దేశంతో పల్లె ప్రకృతి వనాలకు తెలంగాణ ప్రభుత్వం నాడు శ్రీకారం చుట్టింది. కానీ కామారెడ్డి జిల్లా , బిచ్కుంద మండల కేంద్రంలోనీ పల్లె ప్రకృతి వనం గ్రామానికి కూత వేటు దూరంలోనే ఉన్నప్పటికీని అధికారుల పర్యవేక్షణ లేకపోవడటం వల్ల మందు బాబులకు అడ్డాగా మారింది. ఎటు చూసినా మందు సీసాలు, పేపర్ ప్లేట్లు కుప్పలు కుప్పలుగా దర్శనం ఇస్తున్నాయి. ఆ పల్లె ప్రకృతి వనంలోకి వెళ్లి చూస్తే ఒక వైన్స్ పర్మిట్ రూమ్ ను తలపించే విధంగా మారిపోయింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా దాదాపు రూ.240831/- వరకు నిధులతో పల్లె ప్రకృతి వన నిర్మాణం చేపట్టారు. 2020-21లో ప్రారంభించిన పల్లె ప్రకృతి వనాల్లో పూర్తి స్థాయి లో మొక్కలు నాటారు. కానీ వాటి ఎదుగుదలకు నీళ్ళు పట్టాడం మాత్రం మరిచారు. దీంతో మొక్కలు పూర్తిగా ఎండిపోయాయి. మందుబాబులకు అడ్డాగా మారిన పల్లె ప్రకృతి వనం పై ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నరు.

టిజిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిఎన్జిఓ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్ కుమార్తె వివాహానికి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ ను జిల్లా టిఎన్జిఓ, టిజిఓ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, మొక్కని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టిజిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ రెండోసారి ఎన్నిక కావడం హర్షనియమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రాంమోహన్, అసోసియేటెడ్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లన్న, నాయకులు సునీత, శ్రావణ్, గోపాల్, రవికిరణ్, రాంకుమార్, గోపాల్, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతకాని గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య ,చింతకాని సెక్రటరీ సైదులుచింతకాని గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోజిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, చింతకాని మండల హెడ్ క్వార్టర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్, ఎస్కే ఖాసీం బూత్ ఎన్రోల్మెంట్ బండి సైదేశ్వర రావు, దేశబోయిన బాబు,మడిపల్లి శ్రీనివాసరావు, వంగూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై కర్రలతో దాడి తీవ్ర గాయాలు

మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ కి తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలో పాత కక్షలతో దాడి వ్యక్తికి తీవ్ర గాయాలు వల్లపు పరమేష్ పై కర్రలతో దాడి చేయడంతో తలపై తీవ్ర గాయాలయ్యాయి మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలింపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మద్దిరాల ఎస్సై మధు నాయుడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

అంగన్వాడీలు టీచర్లు శాసన సభ ఎన్నికల ముందు గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి ఓటర్ల నమోదు చేయించారు. అంగన్వాడీలు ఓటరు నమోదు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. బి ఎల్ ఓ లు చేసిన కష్టానికి నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు మాకు ప్రభుత్వం నుండి ఎలాంటి డబ్బులు అందక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మాకు డబ్బులు వెంటనే మంజూరు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఉమ్మడి మాచరెడ్డి మండల అంగన్వాడి టీచర్లు తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం ముట్టడించి, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షురాలు బాబాయి, మండల నాయకులు బట్ట లక్ష్మీ, మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (25-02-24)FFF_times of varha main (13-2).qxd 2/25/2024 6:02 AM Page 4

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నర సింహస్వామిహారథోత్సవం

అధిక సంఖ్యలో హాజరైన భక్తులు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు గతవారం రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య యజ్ఞ యాగాదులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి మూర్తులను రథంపై ఉంచి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు.రథోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ లైన్లో బారులు తీరారు.ఆలయ ప్రాంగణంలో వెలసిన దుకాణ సముదాయాలు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు భజన పోటీలు కొనసాగాయి. భజన పోటీల్లో గెలుపొందిన వారికి శాలువలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై విక్రం ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.రథోత్సవాన్ని పురస్క రించుకొని వచ్చే భక్తులకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన పురం అబ్బయ్య అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంద సంజీవ్, మాజీ ఉపసర్పంచ్ విజయ్, మాజీ సర్పంచ్ దశరథ్, ఆలయ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, శ్రీనివాస్, ఆలయ ఈఓ వేణు, సిబ్బంది రఘు, గ్రామస్తులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు....గత వారం రోజుల నుండి కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటితో ముగియనున్నాయి.చివరి రోజు స్వామివారికి చక్ర స్నానం(చక్రతీర్థం) నిర్వహిస్తారు.ఈ మేరకు కొనసాగే జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ సిబ్బంది తెలిపారు. సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.

బిచ్కుందలో జోరుగా పిడిఎస్ రీసైక్లింగ్ దందా...

కన్నెత్తి చూడని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం లో పిడిఎస్ రీసైక్లింగ్ దందా జోరుగా కొనసాగుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమ దందాకు తెరలేపుతుంది. దరిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆహార భద్రత పథకం కింద కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం నేడు అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది. నిరుపేదలకు పంపిణీ చేసే దొడ్డు బియ్యం నాసిరకంగా పురుగులు చెత్తాచెదారం ఉండడంతో ప్రజలు తినడానికి ఆయిష్టత చూపుతున్నారు. దాంతో సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్రలో బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో లబ్ధిదారుల నుండి 18 నుండి 20రూపాయల వరకు కొనుగోలు చేసి ట్రాలీలలో యథేచ్ఛగా సరిహద్దుల్లోని మహారాష్ట్రకు తరలించి అక్కడ కిలోకు 50 రూపాయలకు పైగానే అక్రమార్కులు సంపాదిస్తున్నారు.రేషన్ దందా జోరుగా సాగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. కొంతమంది అధికారులు అయితే బియ్యం రవాణా చేసే ముఠాల నుండి డబ్బులు తీసుకొని తమకేం పట్టనట్లు వ్యవహరించడంతోనే స్వరాష్ట్రంలోని బియ్యం మహారాష్ట్రలో సన్నబియంగా మార్చి దందాను కొనసాగిస్తున్నారు అని స్థానిక ప్రజనికం గుసగుసలాడుకుంటున్నారు. కొంతమంది రేషన్ డీలర్లే స్వయంగా లబ్ధిదారుల నుండి బియ్యాన్ని రేషన్ ముఠాలకు అమ్మకాలు జరుపుతున్నారు. అంటే ఆ నోట ఈ నోట చర్చ జరుగుతున్న వేళ అధికారులు ఓసారి ఇటువైపు కూడా కన్నువేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు..

-చిన్నారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదు. అధికారులను ఆదేశించిన.!?

-అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్...

3వ, తేదీ అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు ఆరోగ్య కేంద్రం,ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు తెరిచే ఉండాలి..

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్..

టైమ్స్ ఆఫ్ వార్త ;- సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

సిద్దిపేట లో కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో శనివారం పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం పైన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్చి 3,4,5 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని మార్చి 3 తేదీన బూత్ యాక్టివిటీ,4,5 తేదీన హౌస్ టు హౌస్ ఆక్టివిటీ నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలోని 2,96,352 గృహాలను సందర్శించి, 82,075 మంది 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించాలని ఆదేశించారు. దీనికిగాను 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో, 194 ఉప కేంద్రాల పరిధిలో 717 బూతులను ఏర్పాటు చేయడమైందని అదేవిధంగా 306 అధిక ఇబ్బంది కలిగే ప్రాంతాలుగా గుర్తించిన వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి 100% పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు . అధిక ఇబ్బంది కలిగించే ప్రాంతాలను కవర్ చేయడానికి 37 మొబైల్ టీములను ఏర్పాటు చేయడమైనది తెలిపారు. అదే విధంగా బస్టాండ్లలో ,మార్కెట్లలో 20 ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లలను ఇమ్యూనైజ్ చేయడానికి చర్యలు గైకొన్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమం నిర్వహణ కొరకు 122 సూపర్వైజర్లను 2977 వాక్సినేటర్లను నియమించడమైనదని తెలిపారు.అదేవిధంగా విద్యుత్ శాఖ వారు ఈనెల 28వ తేదీ నుండి వచ్చేనెల 5వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పవర్ కటింగ్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. రవాణా శాఖ వారు బస్టాండ్ లో పల్స్ పోలియో కార్యక్రమం పైన అనౌన్స్మెంట్ ప్రతి పది నిమి షాలకు ఒకసారి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎక్కడైతే పోలియో బూతులు ఉంటాయో ఆదివారం తెరిచే ఉంచి వైద్య ఆరోగ్యశాఖ వారికి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ మూడో తేదీ ఆదివారం అన్ని అంగన్వాడీలు కేంద్రాలు, పాఠశాలలు తెరిచే ఉంటాయని ప్రజలందరూ ఆదివారం రోజు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకి పోలియో చుక్కలు వేయించి పోలియో నివారణలో భాగ స్వామ్యులు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ రాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజినీ,ప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ మల్లేశ్వరి,డాక్టర్ ప్రభాకర్,డిస్ట్రిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ,డిడబ్ల్యుఓ సవిత్రి, మున్సిపాలిటీల కమిషనర్లు ,విద్యుత్ శాఖ, రవాణా శాఖ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యదర్శులు రాక కార్యాలయాలకు తాళాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె శనివారం కార్యదర్శులు రాక కార్యాలయాలకు తాళాలు తీసే నాధుడే కరువ య్యాడు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన గ్రామాల కార్యదర్శులు గ్రామాలకు రావడం పూర్తిగా బంధు చేశారు. సర్పంచుల పదవి కాలం ముగియడం తో మండల అధికారులు ప్రత్యేక అధికారుల పాలనలో సుమారు ఇరవై తొమ్మిది గ్రామాల కు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు ఏ ఊరు చూసిన ఏమున్నది గర్వకారణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. గ్రామాల పరిస్థితి నిరంతరం గ్రామాలలో పర్యటించి గ్రామం లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయవలసిన గ్రామాల కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండకుండా వారికి అవసరం ఉంటే వస్తారు లేదంటే గ్రామానికి రావడం లేదని అయ గ్రామాల ప్రజలు చర్చించు కుంటున్నారు. వేసవి కావడం తో గ్రామాలలో నీటి యేద్దడి నీ నివారణ చర్యలు చేపట్టి త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. గ్రామాలలో ఏ విధుల్లో చూసిన చెత్త పేరుకొని చెప్పే వారు లేక పనులు చేసే వారు లేరని విమర్శలు వస్తు న్నాయి. అంతకు తగ్గట్టుగా కార్యదర్శుల పని తీరుకు నిదర్శనంగా మండల పరిధిలోని తుమ్మ గూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనం లోని చెట్లు ఆ గ్రామ రైతు తన కు చెందిన భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం ఏమిటని గురువారం రోజున చెట్లు నరికి నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన పై స్థానిక గ్రామ కార్యదర్శి నీ వివరణ కోరగా మోహన్ గ్రామ కార్యదర్శి గతంలో పల్లె ప్రకృతి వనం కు సుమారు ఐదు గంటల భూమి ని గ్రామ పంచాయతీ కి అమ్మినట్లు గ్రామస్థులు తెలిపారని కొంత మేరకు డబ్బులు తీసుకొ న్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన హరిత హారంతో ప్రతి ఊరు వాడ పచ్చధనం పరిశుభ్రత పై వేల కోట్లు ఖర్చు చేసి పచ్చని పల్లెలు చేయ డంతో నేడు కొందరి స్వప్రయోజనాల కోసం చెట్లను నరికి వేస్తున్నారని పల్లె ప్రకృతి వనాల పై పర్యవేక్షణ లోపం తో ప్రభుత్వ లక్ష్యం నిరుకారుతుందని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయ పాలన లేక పొవడం గ్రామాల లో పర్యవేక్షణ లోపంతో గ్రామాల అభివృద్ధికి ఆటంకం గా ఉన్నదని అధికారుల తీరుకు నిదర్శనంగా పలువురు చర్చించు కుంటున్నారు.

పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త ;- సిద్దిపేట జిల్లా ప్రతినిధి

మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరీక్షల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు.మార్చి 18వ తేదీ నుండి ఎప్రిల్ 02 వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షల నిర్వహణ జరుగుతుంది.పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ 13897, ప్రైవేట్ 6 , వొకేషనల్ చెందిన 1661 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. పరీక్షలకు సంబంధించి జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పరిధిలోని 80 పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామన్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేర్చే విధంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం, జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాల తరలించే విషయంలో పోస్టల్ శాఖ, పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచే విషయంలో వైద్య ఆరోగ్యశాఖ, పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేసి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసే విషయంలో పోలీస్ శాఖ సహకరించాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు చూసుకోవాలని డీఈఓ శ్రీనివాస్ రెడ్డిని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పరీక్షల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు తగిన సూచనలు సలహాల కోసం సమన్వయ కమిటీ సంప్రదింపులు కొనసాగాలని, సమస్య తీవ్రత విషయంలో ప్రతి సందర్భాన్ని జిల్లా కలెక్టర్కు నివేదించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు సమావేశానికి విచ్చేశారు.

ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో గోపి అద్భుత ప్రతిభ

35 ం గ్రూప్ లో 110 మీటర్ల హర్డిల్స్ లో గోల్డ్ మెడల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో నిజామాబాద్ జిల్లాకు మరో గోల్డ్ మెడల్ వరించింది. థాయిలాండ్ లోని సకోన్ నఖోన్ లో జరుగుతున్న 28వ ఏషియన్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా కు చెందిన ఆప్షీ గోపి (విద్యుత్ శాఖ ఉద్యోగి) 35 ఏళ్ల పై వయసు కేటగిరిలో ఇండియన్ మాస్టర్ అథ్లెట్ గా ప్రాతినిధ్యం వహించాడు. అయితే 110 మీటర్ల హర్డిల్స్ లో అద్భుత ప్రతిభను ప్రదర్శించి ఏకంగా గోల్డ్ మెడల్ ని సొంతం చేసుకున్నాడు. ముందు రోజు జరిగిన 4100 మీటర్ల రిలే లో నిజామాబాద్ కు చెందిన దినేష్ వాగ్మారే జోడితో కలిసి ముందుగానే గోల్డ్ మెడల్ తమ ఖాతాలో చేర్చుకున్నారు. దీంతో గోపి ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో రెండు గోల్డ్ మెడల్స్ తన ఖాతాలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీను నాయక్, బద్దం గోపిరెడ్డి, కె.వి. కిరణ్ కుమార్, నీతారెడ్డి, రేఖారాణి, పల్లవి రెడ్డి, బాగా రెడ్డి, దశరథ్ తదితరులు గోపి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

శంకరజాతి ఆవులకు తైనాసిన్ వ్యాది నిరోధక టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల ముల్లంగి గ్రామంలో శనివారం శంకరజాతి ఆవులకు తైనాసిన్ వ్యాధినిరోదక టీకాలు మండల పశువైద్యడాక్టర్ కిరణ్ దేశ్ పాండే,మరియు ఉమామ సహేర్ అధ్యర్యములో, 24 శంకరజాతి ఆవులకు ఈ టీకాలు వేశారు. ఈ సందర్భముగా తైలసిన్ వ్యాధి సోకిన ఆవులకు ఎక్కువ జ్వరం యుండి ముక్కునుండి అధిక నురుగు కారుతుందని అన్నారు.దీనివలన చూడి శంకర జాతి ఆవులు ఈసుకు పోతాయని, పాలు ఇచ్చే ఆవులలో పాల దిగుబడి తగ్గుతుందని, పశు వైద్యాడాక్టర్ లు తెలిపారు. కావున శంకరజాతిఆవులు కలిగిన యజమానులు ఈ టీకాలను ఆవులకు వేయించాలని అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు టి వినిత వి ఎల్ ఒ, గంగజమున జె వి ఒ, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు

మానిక్ బండార్ గ్రామంలో నీటి ఎద్దడి.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల పరిధి మానిక్ బండార్ లో త్రాగు నీరు గత 15 రోజులనుండి రావడము లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో మిషిన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందిస్తామని, గతప్రభుత్వం నళ్లతిప్పనే నీళ్లు అని, ఇంటికో నల్ల బిగించారు. నల్లద్వారా కొన్ని నీళ్లు మాత్రమే త్రాగటానికి వచ్చేవి,అలాగే వాడుకోవటానికి గ్రామంలోని బోరు మోటార్లద్వార, కులాయిలకు కనెక్షన్ ఇచ్చి నీళ్లు అందించేవారు, గత 15 రోజులనుండి రెండు మూడు బిందెలు మాత్రమే ఈ కులాయిలాద్వారా నీల్లు వస్తున్నాయి . ఈ నీళ్లు సరిపోక సంబందిత అధికారులను అడుగగా, గ్రామంలోని బోరమోటార్ లు చెడిపోయాని, వాటిని రిపేర్ చేయించి నీటి సరఫరాచేయిస్తామని, 15 రోజులైనా అధికారులు గాని, పాలకులు గాని,పట్టించుకున్న నాధుడే లేరని గ్రామస్తులు వాపోయారు. వచ్చేది ఎండ కాల, ఇపుడే ఇలా అయితే వచ్చే వేశావిలో చుక్కనీరుకూడ లభించదని.ఇప్పడికైన సంబంధిత అధికారులు కాని, పాలకులు కాని గ్రామస్తులకు స్పందించి,నీటి కష్టాలు తీర్చాలని గ్రామస్తులు కోరు చున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-02-2024

డబుల్ బెడ్రూంల ఎంపిక జీవోకు వ్యతిరేకంగా జరిగింది

టిఆర్ఎస్ నాయకుల అనుచరులకే మంజూరీలు

శిధిలమైతున్న ఇళ్ళ మరమ్మతుకు కోటి 25 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్

గత ప్రభుత్వ అవినీతి బట్టబయలు చేసిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద ప్రజల కోసం అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ పథకంలో జీవోకు వ్యతిరేకంగానే ఎంపికల ప్రక్రియ జరిగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు. బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతు పేదోని సొంత ఇల్లు సాకారం కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మన నిజామాబాద్ కు 2,330 మంజూరు కాగా పూర్తి అయినవి 648 అని, వీటి అభ్యర్థుల ఎంపిక కూడా జీవో కు వైతిరేకంగా జరిగిందని ఆయన అన్నారు. జీవో ప్రకారం అర్బన్ పరిధిలో కేటగిరి ప్రకారం ఎస్సీ -17%, ఎస్టీ-6%, మైనారిటీ -12% మిగతా వర్గాల వారిని సమానం చేస్తూ ఆర్థిక రేఖకు దిగువ ఉన్న వారికి కేటాయింపు జరగాలి కానీ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ఒక వర్గానికి 48% కేటాయించి మిగతా వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేటాయించిన వాటిలో కూడా బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు, ఇల్లు ఉన్న వారికే ఇల్లు ఇచ్చారని, జీవో ప్రకారం వార్డ్ సభ ఏర్పాటుచేసి అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయాలి కానీ అలా జరగలేదని అన్నారు. దీంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని అన్నారు. వెంటనే అర్హులైన పేదవారిని ఎంపిక చేసి ఆ ఇళ్లను మరమత్తు చేసి ఇవ్వాలని, దానికి స్పెషల్ ఫండ్ కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ విషయంలో జిల్లా మంత్రికి కూడా వినతి పత్రం అందజేశామని తెలిపారు. అదేవిధంగా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కోట్ల రూపాయలు వచ్చిన నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధ్వనంగా ఉందని గత పాలకులు నిధులు స్వాహా చేసి పాలనను గాలికి వదిలేసారని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 కింద 162 కోట్ల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం విడుదల చేసిందన్నారు. వాటర్ సప్లై కోసం 217 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, తప్పకుండ ఆ నిధులతో త్వరతగాతిన పనులు పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 60 కోట్లు, 61 కోట్ల నిధులు ఎస్ డి ఎఫ్ 100 కోట్లు నిధులు గతంలో మంజూరు అయినవనీ, వాటిని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. మా నియోజకవర్గ అభివృద్ధికి వెంటనే వాటిని కూడా విడుదల చేయాలనీ జిల్లా ఇంచార్జ్ మంత్రికి, ముఖ్యమంత్రికి అసెంబ్లీలో వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో కూడా సరైన మౌలిక సదుపాయలు లేవని, వాటికీ కూడా నిధులు మంజూరు చేయాలనీ, వచ్చే విద్య సంవత్సరానికి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సౌకర్యల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడితే ఆరు గ్యారెంటీలు మాట్లాడుతున్నారనీ వాటితో పాటు మేనిఫెస్టో లో ఉన్న హామీల సంగతి ఏంటి అని ప్రశ్నించారు. వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ, మహిళలకు 2500, నిరుద్యోగ భృతి అవన్నీ అమలు చేయాలనీ, ఆరు గ్యారెంటీలు కూడా ఎన్నికల కోడ్ కు ముందు అమలు చేయాలని, ఎన్నికల కోసం, ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మండల అధ్యక్షులు పుట్ట వీరేందర్, గడ్డం రాజు, రోషన్ లాల్ భోర, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దుబ్బా హై స్కూల్ సైన్స్ ఫెయిర్

60 ప్రాజెక్టులతో ఆకర్షణీయమైన ప్రదర్శనలు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించిన ఇన్నర్ వీల్ బృందం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ విశేషంగా ఆకట్టుకుంది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు సైతం ఈ సైన్స్ ఫెయిర్ లో తమ సృజనాత్మకతను వెలికి తీయడంలో తమదైన శైలిలో పోటీపడుతున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. అన్ని సౌకర్యాలు, సదుపాయాలు ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో సర్వసాధారణంగా ఈ సైన్స్ ఫెయిర్లు ఆర్భాటంగానే జరుగుతుంటాయి. కానీ అరకొరా వసతి సౌకర్యాల మధ్య పోటీ ప్రపంచంలో మేము సైతం అంటూ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలను ప్రదర్శించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను అందుకు అనుగుణంగా ఇచ్చే ఉదాహరణలు, ప్రయోగాత్మకంగా వారి సొంత ఆలోచనలతో చేసిన ప్రదర్శనలు వీక్షకులను అబ్బురపరిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగయ్య నేతృత్వంలో సుమారు 60 కి పైగా ప్రయోగాలను ప్రదర్శించడం విశేషం. ఇందులో బయాలాజీకల్ సైన్స్ సంబంధించిన ప్రాజెక్టులను సబ్జెక్టు టీచర్లు బాలరాజు, ముత్తన్న వారికి గైడ్ టీచర్లుగా వ్యవహరించారు. అదేవిధంగా ఫిజికల్ సైన్స్ ప్రాజెక్ట్ లకు శ్రీనివాస్, లింకన్, ముద్దుకృష్ణ వీరంతా విద్యార్థుల ఆలోచనలను పదును చేస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. అయితే ఈ సైన్స్ ఫెయిర్ ప్రదర్శనకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు సుజాత పాండు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఇంతటి ప్రతిభా నైపుణ్యతలు, సృజనాత్మక నింపే విధంగా వారినీ ఈ విధంగా తయారు చేస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది కృషి ఎంతో ఉందని వారిని ప్రశంసించారు. కేవలం చదువులకే పరిమితం కాకుండా ఇలాంటి సృజనాత్మకతను వెలికి తీసే ప్రదర్శనలతో విద్యార్థులు వారి భవిష్యత్తు ఉజ్వల బాటగా పయనిస్తుందని వారన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఇలాంటి సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ బృందం వారికి ఇచ్చిన వేదిక ఒక తొలిమెట్టు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పాఠశాల కోసం తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ట్రెజరర్ రజిని, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధించాలి

సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్ బృంద సభ్యుడు నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

పాఠశాల ద్వారా అందిస్తున్న సౌకర్యాలను పిల్లలు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని, పిల్లల సమగ్ర అభివృద్ధే విద్యాశాఖతో సమన్వయంతో అందిస్తున్న సమగ్ర శిక్ష లక్ష్యమని సమగ్ర శిక్ష సోషల్ ఆడిటర్ నాగరాజు అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని గూపన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయన ప్రధానోపాధ్యాయులు శకుంతలా దేవితో కలిసి ఉదయం ప్రార్థన సమయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, న్యూట్రిషన్ అందించే రాగి జావా, పుస్తకాలతో నిండిన లైబ్రరీ, ఉచిత యూనిఫామ్ ఇలా అనేక సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని శ్రద్ధ వహించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. నో బ్యాక్ డే సందర్భంగా విద్యార్థులకు దర్శించిన కార్యక్రమాలనాయన తిలకించారు. లైబ్రరీ, సైన్స్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్ పనితీరును పరిశీలించారు. విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మరుగుదొడ్లు, పాఠశాల మైదానం, మధ్యాహ్న భోజనం, తరగతి గదుల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనులో కేటాయించిన విధంగా మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు గాని అరటి పండు గాని తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ శకుంతలా దేవి, ఉపాధ్యాయులు జయసాగర్, కే. మంజులత, కృష్ణారెడ్డి , శ్రీరామ్ లక్ష్మణ్, ఘనపురం దేవేందర్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

చక్కెర కర్మగారాన్ని తెరిపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి...

మరణించిన కార్మికుల కుటుంబాలకు 25 లక్షల ఆర్థిక సాయం అందజేయాలి

కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

చక్కెర ఫ్యాక్టరీల అంతర్జాతీయ విధి, విధానాలపై కేంద్రంతో ఐక్య ఉద్యమం చేపడుదామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం నిజాం షుగర్ చక్కెర కర్మాగారాన్ని పరిశీలించడానికి వచ్చిన బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ చైర్మన్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లకు వామపక్ష పార్టీల బృందం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వి. ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్రం ఏర్పడితే ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ రంగంలోనే ఫ్యాక్టరీని నడిపిస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని అన్నారు. మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత ఫ్యాక్టరీ ఆస్తులను కాజేయటానికి తానే ఫ్యాక్టరీని నడుపుకోవటానికి కుట్రలు పన్ని నడిచే ఫ్యాక్టరీని మూసేశారని గుర్తు చేశారు. ఫ్యాక్టరీలో గల యంత్రాలను గోకరాజు గంగరాజు రాత్రిపూట తరలించుకు పోయారని మండిపడ్డారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రైతుల,ప్రజల, కార్మికుల అభిప్రాయాలను గౌరవించే విధంగా పాలన కొనసాగించాలని కోరారు. చెరుకును పండించే రైతాంగానికి విత్తనాలను ,ఎరువులను సబ్సిడీ పైన ఇచ్చి, టన్నుకు 4,500 రూపాయలు చెల్లించి ఫ్యాక్టరీని నడిపించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం-ఎల్ ప్రజా పంథా జిల్లా నాయకుడు బి.మల్లేష్, బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, సిపిఎం పార్టీ నాయకులు జే.శంకర్ గౌడ్, యేషాల గంగాధర్,గోపి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పి.వరదయ్య,పోశెట్టి తదితరులు పాల్గొన్నారు..

పాఠశాల కళాశాల విద్యార్థులకు ఆధ్యాత్మిక అంశాలపై కవిత పఠనం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామశివారులోగల శ్రీ అపురూప వెంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భముగా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు అధ్యాత్మిక అంశాల పై శనివారం 15 పంక్తులకు మించని కవితాపఠనం ఆలయకమిటి నిర్వహించింది.అలాగే ఉదయం 8-00 నుండి శాంతిపాఠము, వేదాది విన్నపములు, ద్వార తోరణ ధ్వజకుంభ ఆరాధన,మూర్తికుంభ ఆరాధన,మన్యుసూక్త వనం,పంచసూక్త హోమం, పూర్ణహుతి,నివేదన బలి బలిహరణ,మంగళ శాసనం నిర్వహించారు.సాయంత్రం 5 -30 నుండి శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం,యాగశాలార్చనలు,పూర్ణహుతి, హనుమత్ వాహనము,నివేదన, బలిహరణ,నీరాజనం,,కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమములో ఆలయకమిటి చైర్మెన్ అమృతలత రెడ్డి.ప్రభాదేవి,రమాదేవి భక్తులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం.. లాంఛనంగా గౌరవ వందనం

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా స్వాతం పలికారు. జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోనిఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్దకు చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు బొకేలు అందించి స్వాగతం పలికారు. అదేవిధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు పోలీసుల నుంచి లాంఛనంగా గౌరవ వందనం స్వీకరించారు.

పరిశ్రమల శాఖమంత్రిని సన్మానించిన బోధన్ మున్సిపల్ చైర్పర్సన్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును బోధన్ మున్సిపల్ చైర్పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు.శనివారం పట్టణంలోని చక్కెర కర్మాగారం సందర్శనకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించే విదంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శరత్ రెడ్డి,మీర్ నజీర్ అలీ,పిట్ల సత్యం,శ్రీకాంత్ గౌడ్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు ఏర్పాటు

కోదాడ మండలం చిమిర్యాల గ్రామంలో జిల్లా కార్యదర్శి అమలబోయిన జయరాజ్ అధ్యక్షతన

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ గారి ఆదేశాల మేరకు కోదాడ మండలం చిమిర్యాల గ్రామంలో జిల్లా కార్యదర్శి అమరబోయిన జయరాజ్అధ్యక్షతన గ్రామ శాఖ కమిటీలు ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్కట్ల ప్రసాద్ మాదిగ పాల్గొని.. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిగా ఈనెల 27 తారీఖున సూర్యాపేటలో జిల్లా కేంద్రంలో జరగబోయే సదస్సు జయప్రదం చేయాలని మాట్లాడినారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులుగా అమరబోయిన సంజీవరావు ఉపాధ్యక్షులుగా కొండా రాజా.ప్రధాన కార్యదర్శి..కాంపాటి కళ్యాణ్.. ఎన్నుకున్నారు.. కార్య క్రమంలో పాల్గొన్న వారు అమరపోయిన అశోక్ ములుగుమహేష్. దావీద్ పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-02-2024

సత్వరమే ఇంటర్ హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఏసి ప్రతినిధులు ఇంటర్ మీడియేట్ బోర్డు కార్యాలయంలో డైరెక్టర్ని మర్యాదపూర్వకంగా కలిసి సత్తరమే ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ కాలేజీ యాజ మాన్యాల నియంత్రణ లేని ఫీజుల దోపిడి గురించి చర్యలు తీసుకోవాలని కాలేజీ యాజమా న్యాలకు 20 రోజుల ముందు హాల్ టికెట్లు అందుబాటులో ఉంచి విద్యార్థులకు ఎగ్జామ్ ముందు రోజు వరకు అందుబాటులో ఉంచకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని సత్వరమే ఆన్లైన్లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంచాలని ఫీజుల నియంత్రణ ఏర్పాటు చేయాలని,బోర్డు ద్వారా వివిధ ప్రసార మాధ్యమాలలో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని నేరుగా ఎగ్జామ్స్ సెంటర్ కు వెళ్ళొచ్చని కాలేజీ ప్రిన్సిపల్ సంతకాలు అవసరం లేదనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇంటర్ బోర్డు తీసుకోవాలని కోరారు.పలు అంశాలపై చర్చించారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ శృతిఓఝా కలగజేసుకొని సత్వరమే ఈరోజు హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచే విధంగా చూస్తానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఏవీఎం మీడియా చైర్మన్ అనపోసల వెంకటేశం,బచ్చు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం..

ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది..

జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు,చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజ కవర్గం ప్రతి డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం అని తెలిపారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్...ల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శంశిగుడా, సాయి చరణ్ కాలనీ ,శ్రీరాం నగర్,కృష్ణ వేణి కాలనీ,సాయి ప్రశాంత్ నగర్ కాలనీ ఇంద్రహిల్స్ లో నెలకొన్న వాటర్, డ్రైనేజ్, రోడ్, వీధి స్తంభాల సమస్యలపై స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్...ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,నాయకులు మనెపల్లి సాంబశివరావు,ప్రభాకర్, రూబెన్ గోపాల్,లింగం,సంగారెడ్డి, సుధాకర్,సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

కాంగ్రెస్ గూటికి సీనియర్ నాయకులు కర్క పెంటయ్య

కార్మిక విభాగం నాయకులు కర్క నాగరాజు

కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం ముసాపేటకి చెందిన బిఆర్ ఎస్ నాయకులు గాంధీభవన్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండిరమేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు పీజేఆర్ శిష్యులు కర్క పెంటయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కార్మిక విభాగం నాయకులు కర్క నాగరాజుకు ఐ.యన్.టి.యు.సి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి అనంతరం వారు మాట్లాడుతు వీరి చేరికతో కూకట్పల్లి లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేసారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.యన్.టి.యు.సి నాయకులు జనక్ ప్రసాద్, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి,సూరజ్ కుమార్ తివారి,సాధు ప్రతాప్ రెడ్డి,అశోక్, కర్క మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబర్ షణ్ముఖ్‌కు నోటీసులు జారీ

హైదరాబాద్,ఫిబ్రవరి24 : డ్రగ్స్ కేసులో యూట్యూబర్ షణ్ము ఖ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. షణ్ముఖ్ తీసుకున్న డ్రగ్ టెస్ట్‌కు సంబంధించిన నివేదిక పదిరోజుల్లో రానుంది. నివేదిక ఫలితం ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుం టామని అధికారులు తెలిపారు. షణ్ముఖ్ యూట్యూబ్‌లో సాఫ్ట్ వేర్ డెవలపర్, సూర్య వంటి వెబ్ సిరీస్‌లతో మంచి గుర్తింపు పొందాడు. బిగ్ బాస్ తెలుగు 5 రన్నరప్‌గా నిలిచారు. షణ్ముఖ్ జస్వంత్‌పై డ్రగ్స్ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని నార్సింగి పోలీసులు సీఆర్‌పీసీ 41 కింద నోటీసులు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. షణ్ముఖ్ తీసుకున్న డ్రగ్ టెస్ట్ రిపోర్టు పదిరోజుల్లో రానున్నాయి. రిపోర్టు ఫలితాల ఆధారంగా అవసరమైన చర్యలు తీసు కుంటామని అధికారులు తెలిపారు.

పౌరుల జీవించేహక్కులను హరించరాదు

చట్టపరిధిలో పనిచేస్తే వి.డి.సి లకు సహకారం

అనవసర చిక్కులలో పడరాదు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

చట్టవ్యతిరేకమైన చర్యలు సరికాదు

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

చట్టం, హక్కులు, బాధ్యతలను తెలియజేస్తూ పౌరుల సామాజిక వెలివేతలు జీవించేహక్కులకు, సమానత్వానికి గొడ్డలి పెట్టులా నిలవరాదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సూచించారు. గ్రామ అభివృద్ధి కమిటీల సభ్యుల సమావేశంలో ఉద్బోధ చేసిన కార్యక్రమంలో చట్టాల గూర్చి తెలిసిచేసిన తెలియక చేసిన నేరం నేరమేనని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఛైర్ పర్సన్ సునీత కుంచాల తెలిపారు. చట్టపరంగా ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే న్యాయపరిజ్ఞానాన్ని తెలియజేయడానికి వీలుగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ అభివృద్ధి కమిటీల సభ్యులతో నిర్వహించిన సదస్సులో ఆమె ప్రసంగించారు. చట్టపరిదిలో పనిచేస్తే సంతోషమేనని కాని చట్టవ్యతిరేకమైన చర్యలు ఆమోదయోగ్యం కావని అన్నారు. అనవసరమైన సమస్యలు సృష్టించి చట్టపరమైన చిక్కుల్లో చిక్కరాదనే అభ్యర్థనను అర్థం చేసుకుని మెలగాలని ఆమె కోరారు. గ్రామ అభివృద్ధి కమిటీలు చట్టాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేస్తే అన్ని ప్రభుత్వ శాఖల తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన కోసమే సదస్సులని ఆ దిశగా న్యాయసేవ సంస్థ కృషి చేస్తున్నదని తెలిపారు. పల్లెల ప్రగతితోనే భరతావని వికాసమని అందుకు ప్రతి పౌరుడు శ్రమించాలని కాని గ్రామాల తిరోగమన దిశగా అడుగులు వేయరాదని జిల్లాజడ్జి అన్నారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు... పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కమిటీల పేరులలో అభివృద్ధి అనే పదం ఉన్నదని దానిని తప్పు పట్టగలమా అని ఆయన ప్రశ్నించారు. సమస్య ఎక్కడున్నదనే విషయానికొస్తే అభివృద్ధి పేరున వేరొకరి అభివృద్ధిని, సహజంగా జీవించేహక్కులను చెరిపి వేయరాదనే విషయాన్ని ప్రతివారు గౌరవించాలని తెలిపారు. కుల బహిష్కరణలకు పాల్పడడం, సామాజిక దండనలు, వెలివేతలు చేయడంతో పోలీసుశాఖ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో అందరు కలిసిమెలిసి జీవించడమే గీటురాయిగా ఉండాలని ఆకాంక్షించారు. చేసేపనులు చట్టవ్యతిరేకమైనవిగా ఉండరాదని, గ్రామ స్థాయిలో ఒక చట్టవ్యతిరేకమైన నిర్ణయం, తీర్మానం చేయరాదని, అది అశాంతికి దారితీస్తుందని తెలిపారు. సమస్యలు ఉంటే ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకురావడం చేయాలని కోరారు. చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి ఆలోచనలు అమృతమే కావాలికాని విషతుల్యం కావద్దని, మా ఆలోచనలకు, భావనలకు ఆచరణరూపం ఇవ్వాల్సింది గ్రామ అభివృద్ధి కమిటీలేనని ఆయన అన్నారు. చట్టపరంగా ఉంటే సమస్య లేదు కాని చట్టవ్యతిరేకమైన చర్యలకు దిగిన ప్రోత్సహించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. న్యాయపరమైన సమస్యలు ఉంటే న్యాయసేవ సంస్థను ఆశ్రయించాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్, నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీల సభ్యులు, వివిధ పోలీస్ స్టేషన్ ల అధికారులు పాల్గొన్నారు.

జెఎన్ టి యూ హైదరాబాద్ ఆల్ ఇండియా నెట్ బాల్ మెన్ ఉమెన్స్ టీమ్ సెలక్షన్స్.

క్రీడాకారుల కు మంచి శిక్షణ ఫిట్ నెస్ కు ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ ను అభినందించిన వైస్ ఛాన్సలర్ కట్టా నరసింహ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జెఎన్ టి యూ హైదరాబాద్ లొ నెట్ బాల్ మెన్ ఉమెన్స్ టీమ్ సెలక్షన్స్ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ ఎస్ దిలీప్ ఆధ్వర్యంలో సిఏంఆర్ఐసి కాలేజీ లో నిర్వహించారు. దాదాపు 60 మంది క్రీడాకారులు వివిధ కళాశాల ల కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సెలక్షన్స్ లో చీఫ్ సెలెక్టర్ గా మిక్స్డ్ నెట్ బాల్ తెలంగాణ సెక్రటరీ డాక్టర్ సోమేశ్వర్ రావు, జెఎన్ టి యూ యూనివర్సిటీ ఫీజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సెలక్షన్స్ ఎంపికైన క్రీడా జట్లు, శ్రీ సిద్ధార్థ్ అకాడమిక్ హైయర్ ఎడ్యుకేషన్ కర్ణాటక లో మార్చి లో 12-13-14-15 వ తేదీలలో జరిగే ఫైనల్ లో పాల్గొననున్నారు.ఆల్ ఇండియా ఛాంపియన్ షిప్ లో ఈ నెట్ బాల్ జట్లు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను జె ఎన్ టి యూ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ కట్టా నరసింహ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి రిజిస్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు, క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చిన యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్ కు అభినందనలు తెలియజేసారు..

శ్రీ సంజీవని ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం పాపారాయుడు నగర్ లో గల శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానంమేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా రామచంద్రస్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేడుక లో పాల్గొన్న గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు జీవిఆర్

శేరిలింగంపల్లి నియోజకవర్గం, 121 కూకట్పల్లి డివిజన్, పాపారాయుడు నగర్ లోని సంజీవ ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు జీవీఆర్ ఆంజనేయ స్వామి పూజలో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ అర్షనపల్లి దామోదర్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు చౌదరి వెంకట రావు, నర్సింగ్ రావు, మునగాల ఉదయ్ రావు, దేవేందర్ రావు, భాస్కర్ రెడ్డి, కిరణ్ రావు, అరుణ్, కిషన్ రావు, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు..

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు స్పందించకుంటే కఠిన చర్యలు తప్పవు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సరూర్నగర్ డిఈ కే రామకృష్ణ తెలిపారు. సరూర్నగర్ టిఎస్ఎస్పీడీసీఎల్ ఎస్. ఈ కరుణాకర్ బాబు అధ్యక్షతన శనివారం హయత్ నగర్ సబ్ డివిజన్ పరిధిలోని సంబంధిత అధికారులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు సకాలంలో స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవి కాలంలో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి దృష్ట విద్యుత్ సరఫరా లో లోటుపాట్లు లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఏ ఈ ల పై ఉందన్నారు. సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు అధికారులు మరియు సిబ్బంది అందరూ తప్పనిసరిగా వారి ఎఫ్ఓసి పరిధిలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ పరంగా ఏవైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ కు 7901679095 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ ఏడీఈ యుగంధర్, ఏఈలు ఆంజనేయులు, చంద్రమౌళి, దిలీప్, జ్యోతి, నాలుగు సెక్షన్ల పరిధిలోని సుమారు 70 మంది విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతరలో వనదేవతలను దర్శించి మొక్కలు చెల్లించిన ఎమ్మెల్యే మాధవరం

సమ్మక్క సారాలమ్మ అమ్మ వార్లకు నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో శనివారం ఉదయం అమ్మవార్లను గద్దెల వద్ద దర్శించు కున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తులాభారం ద్వారా 80 కేజీల బంగారాన్ని(బెల్లం) అమ్మ వారికి సమర్పించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు కాట్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మామిడాల రవీందర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

పాక్‌పై ఇరాన్ సైనిక దాడి

రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం

బలూచిస్తాన్,ఫిబ్రవరి24 : ఇరాన్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి సైనిక దాడిని నిర్వహించింది. ఇరాన్ సైనిక బలగాలు ప్రముఖ 'జైష్ అల్ అదిల్' మిలిటెంట్ గ్రూప్ కమాండర్ ఇస్మాయిల్ షాబక్ష్ పాకిస్తాన్ భూభాగంలో హత్య చేశారు. 2012లో ఏర్పాటైన 'జైష్ అల్ అదిల్'ని ఉగ్రవాద సంస్థగా ఇరాన్ గుర్తించింది. గత కొన్ని సంవత్సరాలుగా 'జైష్ అల్ అదిల్' ఇరాన్ భద్రతా దళాలపై అనేక దాడులు జరిపింది. డిసెంబరులో సిస్తాన్-బలూచిస్తాన్‌లోని ఒక పోలీసు స్టేషన్‌పై దాడి చేయగా. దాదాపు 11 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినందుకు జైష్ అల్-అద్ల్ బాధ్యత వహించాడు. ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యలయాలపై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ పాకిస్థాన్‌లు పరస్పరం దాడులు జరిపాయి. పాకిస్తాన్, ఇరాన్‌ల భద్రతా సహకారాన్ని విస్తరించడానికి పరస్పరం అంగీకరించాయని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఈ ఒప్పందాన్ని పాక్ విదేశాంగ మంత్రి జలీల్ అబ్బాస్ జిలాండ్ అతని ఇరాన్ కౌంటర్ హొస్సేన్ అమీర్-అబ్దొల్లాహియాన్ పాక్ విదేశాంగ కార్యాలయంలో ప్రకటించారు. ఇరు దేశాలు తమ తమ ప్రాంతాల్లో ఉగ్రవాదంపై పోరుకు, పరస్పరం ఆందోళనలు తగ్గించుకునేందుకు అంగీకరించాయని ఆయన తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-02-2024

కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామములోని మహిమగల పురాతన శ్రీలక్ష్మీ నరసింహస్వామి, రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... శ్రీ స్వామివారికి శనివారం ఉదయం నుండే సుప్రభాతం, ఆరాధన, నైవేద్యమ్, మంగళహారతి, హోమం, అగ్నిప్రతిష్ఠ, గరుడముద్దా, ద్వాజారోహనము, బలిహరణ, నైవేద్యం, తీర్తప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పుర ప్రముఖులు, ఆడపడుచులు దంపతులుగా తరలివెళ్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వివాహ ఎదుర్కొల్లు కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వేదపండితులచే తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించి, ఆశీర్వచనాలు అందించారు. తదుపరి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని పటాన్ చెరు

బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

సంగారెడ్డి,ఫిబ్రవరి24 : పాలకుల చిత్తశుద్ధి లోపంతోనే ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం పఠాన్ చెరు ఏలాంటి అభివృద్ధి చెందలేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘుందన్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఈదుల నాగులపల్లిలో రైల్వే టెర్మినల్ భూసే కరణ వద్దే ఆగిపోవటం విచారకరమ న్నారు. 153 కిలోమీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యమైనా కొల్లూరు వద్ద కిలోమీటర్ సర్వీస్ రోడ్డును ఇవ్వలేకపోవటం బాధాకర మన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి రియల్ ఎస్టేట్ మీద ఉన్న ప్రేమ సర్వీస్ రోడ్డు నిర్మాణం పై లేదని మండిపడ్డారు. పటాన్ చెరులో గొప్ప లాండ్ బ్యాంకు ఉన్నా ఐటి సెజ్ అభివృద్ధి చేయలేదన్నారు. లాక్డారంలో క్రషర్లు రూపంలో గుట్టలను, కొండలను కరిగించే శారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకే ప్రజలు పట్టం కడతారని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు.

ఢిల్లీ శివారులోనే రైతుల మకాం

వంటావార్పూ అక్కడే

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 : దేశ రాజధాని ఢిల్లీలో రైతుల ఆందోళన కొనసాగుతున్నది. తమ డిమాండ్లు నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు తెగేసి చెబుతున్నారు. ఈ మేరకు ఢిల్లీ, పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోనే వారు మకాం వేశారు. కావాల్సిన సరుకు సరంజామా అంతా వెంట తెచ్చుకుని బార్డర్‌లో తిష్టవేశారు. అక్కడే వండుకుతిని గుడారాల్లో తలదాచుకుంటున్నారు.తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, గత ఆందోళనల సందర్భంగా తమపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయా లని రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. రైతుల డిమాండ్లపై చర్చకు సిద్ధమంటూనే ప్రభుత్వం తాత్సారం చేస్తూ వస్తున్నది. గతంలోలా రైతులు రాజధానిలోకి చొచ్చుకురాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. పంజాబ్-హర్యానా నడుమగల శంభు సరిహద్దులో రైతులు వాహనాలపైనే వంట చేసుకుంటున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

త్వరగా యాదాద్రి పనుల పూర్తి

అధికారులకు భట్టి ఆదేశాలు

నల్లగొండ,ఫిబ్రవరి24 : యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర మంత్రుల బృందం పవర్‌ప్లాంట్‌ను సందర్శించింది. బేగం పేట నుంచి హెలికాప్టర్లో విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు చేరుకున్నారు. వీరికి సీఎండీ రిజ్వీ, కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందన దీప్తి స్వాగతం పలికారు. ముందుగా ఎ÷-లాంట్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎండీ గెస్ట్ హౌస్‌లో ఉన్నతధికారులతో ప్రాజెక్టు పనులపై రివ్యూ చేశారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ..పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉ ంటుందన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఢిల్లీకి తెలంగాణ బిజెపి నేతలు

సీట్ల కేటాయింపుపై పెద్దలతో చర్చ

హైదరాబాద్,ఫిబ్రవరి24 : ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు వెళ్లనున్నారు. సీట్ల కేటాయిం పులపై చర్చించనున్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ , లక్ష్మణ్, డీకే అరుణ (ఆఐ ంసబీనిజీ), ఈటల సాయంత్రం బీజేపీ అగ్రనేతలతో సమావేశం కానున్నారు. పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికపై అధిష్టానంతో బీజేపీ నేతలు చర్చించనున్నారు. మార్చి రెండో వారంలో అభ్యర్థుల ప్రకటన చేయాలని బీజేపీ భావిస్తోంది. హైకమాండ్ వద్ద ఒక్కో నియోజకవర్గం నుంచి మూడు పేర్లతో లిస్ట్ రెడీ చేయనున్నారు. సిట్టింగ్‌లు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయంకు మళ్లీ అవకాశం లభించనుంది. మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి బీజేపీలో తీవ్ర పోటీ నెలకొంది. మల్కాజ్‌గిరి సీటును ఈటల, చాడా సురేష్ రెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్ తదితరులు ఆశిస్తున్నారు. మహబూబ్‌నగర్ స్థానంలో డీకే అరుణ, శాంతికుమార్, జితేందర్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. ఖమ్మం సీటును పీవీ రమేష్, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్‌లు ఆశిస్తున్నారు. చేవెళ్ళ నుంచి కొండా విశ్వేశ్వరెడ్డి, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్ పోటీ దాదాపు ఖరారు అయ్యారు. బీఆర్ఎస్‌తో పొత్తుపై హైకమాండ్ నుంచి క్లారిటీ తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ నేతలు భావిస్తున్నారు.

అదుపుతప్పిన టూ వీలర్ : ఒకరు మృతి

కుమ్రంభీం ఆసిఫాబాద్,ఫిబ్రవరి24 : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన సిర్పూర్(టి) మండలం వెంపల్లి రైల్వే గేటు వద్ద శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గుర్తించిన స్థానికులు క్షతగాత్రులను దవా ఖానలో చేర్పించి పోలీసులకు సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కారు ఆటో ఢీ

- మహిళ మృతి,ఆరుగురికి తీవ్ర గాయాలు
- చికిత్స కోసం ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు
- అతివేగమే ప్రమాదానికి కారణం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

బంధువుల శుభకార్యానికి ఆటోలో వెళ్తున్న వారిని కారు అతివేగంతో ఎదురుగా ఢీకొట్టడంతో మహిళ మృతి చెందగా ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని గోపాల్ రెడ్డి నగర్ వద్ద సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై మహేంద్ర నాథ్ తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మణ్ తన బంధువులతో కలిసి మా దారం(కలాన్) గ్రామంలో బంధువుల శుభకార్యానికి తిమ్మాపురం నుండి అర్వపల్లి మీదుగా మాదారం(కలాన్) వెళ్తుండగా గోపాల్ రెడ్డి నగర్ వద్ద అతివేగంగా కారు వచ్చి ఆటోను ఢీ కొట్టింది.ఆటో ఫల్టీ కొట్టింది దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో కోడూరు గ్రామానికి చెందిన గంట ఎల్లమ్మ(42) అక్కడికక్కడే మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న మిగతా వారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు తెలియజేయడంతో ఎస్సై సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే వారిని సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు.

దివ్యాంగులకు అన్నీ తామైన ఆదర్శ దంపతులు

దివ్యాంగుల కోసమే జంటగా కలిసి మెలిసి సేవ కార్యక్రమాలు

మూడు దశాబ్దాలుగా వారి సేవలకే అంకితమైన ఆదర్శ దంపతులు

1992లో ముగ్గురితో ప్రారంభమై ప్రస్తుతం వెయ్యి మందికి పైగా

దివ్యాంగుల భవిష్యత్తుకు బాట

స్నేహ సొసైటీ వేదికగా ఉద్యోగ, కళారంగాల్లో మేల్కొలుపు

సేవలకు గుర్తింపుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు

200 మందికి పైగా ఉపాధి కల్పన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తమ జీవితాన్ని దివ్యాంగుల కోసం అంకితం చేస్తూ వారి సేవలోనే తరిస్తున్న డాక్టర్ సూరీ సిద్ధయ్య, జ్యోతి దంపతులకు సమాజ సేవ లోనే వారి దాంపత్య జీవితం 32 సంవత్సరాలు పూర్తి చేసుకున్న. సిద్ధయ్య అది నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం నీల గ్రామం. జ్యోతి మహారాష్ట్ర లోని పూణే కు చెందిన వాస్తవ్యురాలు. వీరిద్దరి ఆలోచనలు సమాజ సేవ కోసమే కావడంతో మహారాష్ట్రలోని పూణేలో సమాజ సేవ కోసం చేసే చదువు వీరిద్దరిని ఒకటి చేసింది. 1992 సంవత్సరంలో ఫిబ్రవరి నెలలో వీరి వివాహం జరిగింది. అంతలోనే జూలై నెలలో స్నేహ సొసైటీ పేరుతో స్వచ్ఛంద సేవ సంస్థను దివ్యాంగుల సేవార్థం స్థాపించారు. ఆనాడు ఐదుగురితో ప్రారంభమైన ఈ స్నేహ సొసైటీ లో ప్రస్తుతం 1000 మందికి పైగా మానసిక వికలాంగులు, శారీరక వికలాంగులు, అందులకు ఒక వటవృక్షమై నిలిచింది అనడంలో సందేహం లేదు.

స్నేహ సొసైటీ స్థాపన ఇలా..

1992 సంవత్సరంలో సిద్ధయ్య, జ్యోతిల వివాహం జరిగిన ఐదు నెలల్లోనే ఏడు మంది సభ్యులతో స్నేహ సొసైటీని స్థాపించారు. ఆ రోజుల్లో ఐదుగురు మానసిక వికలాంగులు, ముగ్గురు మందులు అందులో చేరారు. ఒక ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసే ఈ స్నేహ సొసైటీ ఎందరికో ఉజ్వల భవిష్యత్తు కోసం వేదికగా నిలుస్తుంది.

కళాకారులకు, ఉద్యోగులకు వేదిక

దివ్యాంగులైనప్పటికీ వారిలో సకలాంగుల కంటే మించిన కళాకుష్టి ఉంటుందని నిరూపించుకునేందుకు అలాంటి సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు ఇక్కడ ప్రధాన అంశంగా నిలుస్తున్నాయి. కేవలం చదువులతోనే సరిపెట్టకుండా క్రీడలు, యోగాసనాలు, సంగీత వాయిద్యాలు, గేయాలపై సైతం వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. కళా రంగంలో ప్రముఖ జానపద గాయకుడు రషీద్, ఆయనతోపాటు సంజయ్, హరి సింగ్ సైతం ప్రముఖ

సెలబ్రిటీల జాబితాలో ఉన్నారు అనడం అతిశయోక్తి లేదు.

స్నేహ సొసైటీలో మరెన్నో విభాగాలు..

మూడు దశాబ్దాల క్రితం కేవలం దివ్యాంగుల కోసం స్నేహ సొసైటీ ని స్థాపించిన ఈ సంస్థ ద్వారా కార్యదర్శిగా వ్యవహరిస్తున్న సిద్ధయ్య దంపతులు కుటుంబ సమస్యలను పరిష్కరించే సఖి సెంటర్ నిర్వహణ. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవగాహన, చికిత్స, ఔషధాల పంపిణీ కార్యక్రమాల నిర్వహణ. అంతేకాకుండా రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా ప్రభుత్వం నుంచి వారికి అందించే రాయితీ, పరికరాలు, విత్తనాలు ప్రభుత్వ లబ్ధికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ రైతు పక్షాన వారధిగా వ్యవహరిస్తున్నారు.

మహిళ సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, ట్రాన్స్ జెండర్ లకూ అవగాహన

వృత్తిరీత్యా సమాజంలో సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తున్న సుమారు 5000 మందికి ఈ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా సుమారు 1500 మంది స్వలింగ సంపర్కులకు, 23 మంది ట్రాన్స్ జెండర్ లకు వారి నడవడి, ప్రవర్తన, ఆరోగ్య సూత్రాలు, ఆరోగ్య విషయమైన పరీక్షలు చేయించి వారికి అవసరమైన చికిత్సలు, ఔషధాల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రాజెక్టుల ద్వారా నిర్వహించే బాధ్యత వీరిదే. అంతేకాకుండా ఈ సంస్థ ద్వారా సుమారు 232 మంది నిరుద్యోగ నిస్సహాయులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. స్నేహ సొసైటీలో వీరు అందిస్తున్న వీరి సేవలను సమాజం హర్షిస్తూ ఆదర్శంగా తీసుకుంటుంది అనడంలో సందేహం లేదు.

నా భార్య బంధువులతో నా కుటుంబ సభ్యులకు ప్రాణహాని

మా కుటుంబానికి ఏదైనా హాని జరిగితే వారిదే బాధ్యత

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





నా భార్య ఆమె తరుపున బంధువుల నుండి నాకు నా కుటుంబ సభ్యులకు ప్రాణహాని పొంచి ఉన్నదని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని క్షణం ఒక యుగముగా గడుపుతున్నా మంటూ అబ్దుల్లాపూర్మెట్ మండలం తట్టి అన్నారం గ్రామానికి చెందిన తరిగొప్పుల అమరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన నివాసంలో తన తండ్రి మహేందర్,తల్లి లక్ష్మితో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను తెలియజేస్తూ తన తండ్రి మహేందర్ స్పెషల్ మెజిస్ట్రేట్‌గా చేసి పదవి విరమణ పొందారని,తాను న్యాయ వాదిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. జనగాం కు చెందిన పల్లవి తో 2017 సంవత్సరం వివాహం జరిగింద న్నారు. ఆ తర్వాత మాకు ఇద్దరు ఆడపిల్లలు జన్మించిన అనంతరం తన భార్య గర్భం దాల్చడంతో హైదరాబాదులోని ఆసుపత్రిలో పరీక్షలు చేయించగా గర్భంలో సమస్య వలన బిడ్డతోపాటు తల్లికి కూడా ప్రాణహాని ఉంటుందని డాక్టర్లు తెలియజేయడంతో లక్షల రూపాయలు పెట్టి నా భార్యను కాపాడుకోవడానికి చికిత్స చేయించడం జరిగిందన్నారు.ఈ విధంగా ఇలా రెండుసార్లు జరిగిందని తెలిపారు.దీనిని అదునుగా తీసుకొని నా భార్య వారి బంధువులు తన భార్యకు మగ పిల్లవాడు పుట్టలేదని అందుకే తాము నాలుగు సార్లు అబార్షన్ చేయించామంటూ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ తమ పరుగును బజారుకీడుస్తున్నారన్నారు.తన భార్యకు ఆమె మేనమామ కొడుకుతో అక్రమ సంబంధం ఉ న్నదని,తన మరదలు పెళ్లి చేసుకొని అత్తారింటికి వెళ్లి పోతుంది అనే బాధ తో పెళ్లి రోజున కత్తితో అతని చేయి కోసుకోవడం జరిగింద న్నారు. పలుమార్లు తన భార్య ఆమె తరపు బంధువులు మా ఇంటి పై దాడి చేసి తన తండ్రి తల్లి తో పాటు తన పై విచక్షణారహితంగా కర్రలతో రాళ్లతో దాడి గాయపరిచార న్నారు. అయినా తాము తమ కుటుంబం పరువు బజారుకు ఈడ్చవద్దని ఉద్దేశంతో అన్ని మౌనంగా భరించామన్నారు.జైపూరి కాలనీలో ఉన్న తన సొంత ఇంటిలో సైతం గొడవకు దిగడంతో ఇల్లు ఖాళి చేసి తట్టి అన్నారం వచ్చామని ఈ విషయంపై నాగోల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిం దన్నారు. మా ఇంటిని ఆక్రమించుకుందే కాకుండా ఇంట్లో నగలు దొంగిలించామంటూ తన భార్య మాపై రివర్స్ కేసు పెట్టిందన్నారు.తన అత్త జనగామలో బెల్టు షాపు వ్యాపారం చేస్తుంటుందని మద్యం కోసం వచ్చిన ఓ వ్యక్తి మా అత్తతో గొడవకు దిగడంతో అడ్డు వచ్చిన తన భార్య పై కర్రతో దాడి చేయడంతో ఆమె చేయి విరిగిందని, ఆరోజు వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తన భార్య చేయికి తగిలిన గాయాన్ని తామే దాడి చేసి కొట్టినట్లుగా చిత్రీకరించి మీడియాలో తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. తన భార్య మొబైల్ నుండి రోజు వందల మందికి కాల్స్ చేసి మాట్లాడుతుంటుందని, గృహిణి అయిన తనకు అన్నిసార్లు కాల్స్ చేసి మాట్లాడవలసిన అవసరం ఏముందన్నారు.తన అత్తకు భార్యకు వాట్లు డబ్బులు అవసరం ఉన్నాయి అంటూ ఫోన్ చేసినప్పుడల్లా వేల రూపాయలు ఫోన్ పే చేయడం జరిగిందన్నారు. తాను రెండో పెళ్లి చేసుకున్నానని, విడాకులు తీసుకోకుండా రెండో పెళ్లి ఎలా చేసుకుంటారని అంటున్నా రని తాను విడాకుల కోసం కోర్టులో అప్లై చేయడం జరిగింద న్నారు. కాపురానికి తన భార్య రాకపోవడంతో వేరే అమ్మాయి తో మూడు నెలల క్రితం కేవలం దండలు మాత్రమే మార్చు కోవడం జరిగిందని,ప్రస్తుతం ఆ అమ్మాయి తన వద్ద ఉండ టం లేదన్నారు. నా భార్యకు నేను అన్యాయం చేస్తే పోలీస్ స్టేషన్ కోర్టులను ఆశ్రయించవచ్చునని, అలా చేయకుండా తమ కుటుంబ సభ్యులపై భౌతిక దాడికి పాల్పడుతున్నార న్నారు. తమ కుటుంబాన్ని అంతమొందించి తమ ఆస్తి మొత్తాన్ని కాజేయాలని కుట్రతో తన భార్య ఆమె బంధువులు దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవేళ తన భార్య మనసు మార్చుకొని తిరిగి తమ ఇంటికి వస్తే సాధారంగా ఆహ్వానిస్తామని తెలిపారు. తమ కుటుంబ సభ్యు ల్లో ఎవరికైనా ప్రాణహాని జరిగితే తన భార్య ఆమె మేనమామ మేనబావ బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. మీడియాలో తమ కుటుంబం పై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-02-2024

లైవ్ మ్యాచ్‌లో బై బై రోహిత్ అంటూ ట్రోలింగ్

ఇంగ్లీష్ అభిమానులపై పైరవుతోన్న నెటిజన్స్

రాంచీ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మ తీవ్రంగా నిరాశపరిచాడు. చివరి టెస్టులో సెంచరీ సాధించిన భారత కెప్టెన్.. రాంచీ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి, జేమ్స్ అండర్సన్ బంతికి బెన్ ఫాక్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. భారత కెప్టెన్ ఔటైన తర్వాత ఇంగ్లిష్ అభిమానులు చేసిన చర్యలకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇంగ్లండ్ బార్మీ ఆర్మీ కూడా ఇంగ్లీష్ అభిమానుల వీడియోను షేర్ చేసింది. రెండో రోజు తొలి సెషన్‌లో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌ను 353 పరుగులకు తీసుకెళ్లింది. అనంతరం తొలి సెషన్‌లో భారత్ బ్యాటింగ్ ప్రారంభించింది. భారత ఇన్నింగ్స్‌ను యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ప్రారంభించారు. అయితే, అండర్సన్ మూడో ఓవర్‌లోనే నాలుగు పరుగుల వద్ద భారత్‌కు మొదటి షాక్ ఇచ్చాడు.రోహిత్ ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. రోహిత్ ఔట్ అయ్యి పెవిలియన్‌కు చేరుకుంటుండగా.. ఇంగ్లిష్ అభిమానులు రోహిత్‌ను భారత అభిమానుల ముందు ట్రోల్ చేశారు. ఇంగ్లిష్ అభిమానులు భారత కెప్టెన్‌కి బై చెప్పడం ప్రారంభించారు. చేతులు ఊపుతూ ఇంగ్లిష్ అభిమానులు బై బై రోహిత్ అంటూ పాడడం ప్రారంభించారు.రాంచీలోని జేఎస్‌సీఏ అంతర్జాతీయ స్టేడియంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ రెండో రోజు తొలి సెషన్ లో ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్ లో 353 పరుగులకు ఆలౌటైంది. ప్రస్తుతం రెండో రోజు మూడో సెషన్ ఆట కొనసాగుతోంది. దీంతో టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. ధృవ్ జురెల్, కుల్దీప్ యాదవ్ క్రీజులో ఉన్నారు. 56వ ఓవర్లో భారత్ ఏడో వికెట్ పడింది. ఆర్ అశ్విన్ కేవలం ఒక్క పరుగు మాత్రమే చేసి ఔటయ్యాడు. అతన్ని టామ్ హార్ట్లీ అవుట్ చేశాడు. ఇప్పటి వరకు ఇంగ్లండ్ తరపున షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. టామ్ హార్ట్లీ రెండు వికెట్లు సాధించాడు. జేమ్స్ అండర్సన్‌కు ఒక వికెట్ దక్కింది.జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ (122బి) చేసిన తర్వాత ఇంగ్లండ్‌లో నాటౌట్‌గా నిలిచాడు. భారత్ తరపున రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రస్తుతం టీమిండియా 2-1తో ఆధిక్యంలో ఉంది.

సీఎస్కే జట్టుకు వరుస షాక్‌లు..

ఐపీఎల్-2024 సీజన్‌కు ముందే చెన్నై సూపర్ కింగ్స్ జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ ఆల్ రౌండర్లు శివమ్ దుబే, డార్లీ మిచెల్ గాయాలతో ఇబ్బంది పడుతుండగా.. తాజాగా మరో న్యూజిలాండ్ స్టార్లు డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర గాయపడ్డారు. ఆస్ట్రేలియాతో తొలి టీ20 సందర్భంగా రచిన్ రవీంద్ర ఎడమ కాలికి గాయం కావడంతో అతడు రెండో టీ20కు దూరం అయ్యాడు.అయితే, రెండో టీ20లో న్యూజిలాండ్ బ్యాటర్ డెవాన్ కాన్వే సైతం గాయపడ్డాడు. కీపింగ్ చేస్తుండగా బంతిని అందుకునే క్రమంలో ఎడమ చేతి బొటనవేలికి గాయం అయింది. దీంతో అతడు ఆట మధ్యలోనే మైదానాన్ని వదిలి వెళ్లాడు. ఇక, స్కానింగ్‌కు తరలించగా ఫ్రాక్చర్ ఉన్నట్లు వెల్లడైంది. దీంతో అతడు మూడో టీ20కు దూరం అయ్యాడు. కాన్వే స్థానంలో టిమ్ సీఫర్ట్ జట్టులోకి వచ్చాడు.ఇక, ఐపీఎల్ ఆరంభ సమయానికి డెవాన్ కాన్వే పూర్తి ఫిట్‌నెస్ సాధించే అవకాశం ఉందని తెలుస్తోంది. అతడితో పాటు డార్లీ మిచెల్, రవీంద్ర కూడా పూర్తిగా కోలుకోనున్నట్లు పలు రిపోర్ట్‌లో పేర్కొన్నాయి. కాగా, ఈ ఏడాది ధానాదన్ లీగ్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో చెపాక్ వేదికగాచెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి.

ముగిసిన రెండో రోజు ఆట

134 పరుగులు వెనుకంజలో భారత్

రాంచీలో జరుగుతున్న భారత్, ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. కాగా.. మొదట బ్యాంటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ లో 353 పరుగులు చేసింది. ఈ క్రమంలో ఈరోజు మొదటి ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియా.. ఆట ముగిసే సమయానికి 7 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది. అయితే.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 134 పరుగులు వెనుకంజలో ఉంది. ఆట ముగిసే సమయానికి వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ ధ్రువ్ జురెల్ (30), కుల్దీప్ యాదవ్ (17) పరుగులతో క్రీజులో ఉన్నారు.కాగా.. టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ 73 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (2) ఆదిలోనే ఔట్ అయి షాక్ ఇచ్చాడు. గిల్, జైస్వాల్ కాసేపు నిలకడగా రాణించారు. కానీ గిల్ కూడా 38 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన భారత్ బ్యాటింగ్ లో రజత్ పాటిధర్ (17), జడేజా (12), సర్ఫరాజ్ ఖాన్ (14) పరుగులు చేశారు. దీంతో ఓ దశంలో టీమిండియా కష్టాల్లో పడింది. 171 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన భారత్.. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్ వికెట్ పడకుండా ఆచితూచి ఆడారు. కాగా.. ఈ మ్యాచ్ లో ఇంగ్లండ్ స్పిన్నర్లు పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుని టీమిండియాను దెబ్బతీశారు. ఇంగ్లండ్ బౌలింగ్ లో షోయబ్ బషీర్ 4, టామ్ హార్ట్ లే 2 వికెట్లు పడగొట్టారు. జేమ్స్ ఆండర్సన్ ఒక వికెట్ తీశాడు.

ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో స్టార్ట్ అయింది. ఆరంభ మ్యాచ్ లో డిపెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, గత సీజన్ రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు పోటీ పడ్డాయి. ఇరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు కొనసాగింది. ఇక, ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్య చేధనలో ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ సాధించింది. ముంబై జట్టుకు చివరి బంతికి 5 రన్స్ కావాల్సిన సమయంలో అప్పుడే క్రీజులోకి వచ్చిన సజనా సిక్స్ కొట్టి గెలుపును అందించింది. దీంతో చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో ఢిల్లీపై ముంబై నాలుగు వికెట్ల తేడాతో విక్టరీ సాధించింది. ఇక, చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ టీమ్ టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికి 171 రన్స్ చేసింది. 172 పరుగుల లక్ష్య చేధనతో బ్యాటింగ్ కు దిగిన ముంబై ఇండియన్స్ ఉమెన్స్ టీమ్ ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్ రెండో బంతికే ఓపెనర్ హెలీ మాథ్యూస్ సున్నా పరుగులకే ఔట్ అయింది. ఆ తర్వాత యాస్తికా భాటియా ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేయగా.. 45 బంతుల్లో 57 పరుగులు చేసి ఔట్ అయింది. నాట్ స్కివర్ బ్రంట్ (19) త్వరగానే అవుటైన.. ఆ తరువాత క్రీజులోకి వచ్చిన హర్మన్‌ప్రీత్ కౌర్ (55) రెచ్చిపోయింది. చివరకు కౌర్ అవుట్ కావడంతో మ్యాచ్ టెన్సన్ గా మారింది.అయితే, రెండో ఇన్సింగ్ చివరి బంతికి ఐదు పరుగులు చేయాల్సి పరిస్థితి ఏర్పాడింది. దీంతో క్రీజులోకి అప్పుడే సజీవన్ సజన వచ్చారు. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ విజయం దాదాపు ఖాయమని అందరు అనుకుంటున్న టైంలో చివరి బంతికి సంజన సిక్స్ కొట్టి టీమ్ ను విజయతీరాలకు చేర్చారు. దీంతో ముంబై ఇండియన్స్ మహిళల జట్లు నాలుగు వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది.

రాంచీ టెస్టులో జైస్వాల్ రికార్డుల వర్షం

భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో యశస్వి జైస్వాల్ మరోసారి సత్తా చాటాడు. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన, అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. తొలి మూడు టెస్టుల్లోనే అతను ఈ ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌తో రాంచీ టెస్టు రెండో రోజు యశస్వి మరో అద్భుతం చేశాడు. ఇంగ్లిష్ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ వేసిన బంతిని ఓవర్ లాంగ్ సిక్సర్ కొట్టి సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత బ్యాట్స్‌మెన్‌గా యశస్వి నిలిచాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 23 సిక్సర్లు కొట్టాడు. 2008లో 22 సిక్సర్లు కొట్టిన వీరేంద్ర సెహ్వాగ్ రికార్డును బద్దలు కొట్టాడు. 2022లో 21 సిక్సర్లు బాదిన రిషబ్ పంత్ మూడో స్థానంలో ఉన్నాడు. 23 సిక్సర్లతో, ప్రత్యర్థి జట్టుపై అత్యధిక సిక్సర్లు బాదిన యశస్వి జైస్వాల్ భారత్ తరపున రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియాపై 25 సిక్సర్లు కొట్టిన సచిన్ టెండూల్కర్ రికార్డు కంటే అతను కేవలం రెండు అడుగులు వెనుకంజలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాపై 22 సిక్సర్లు బాదిన ప్రస్తుత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డును యశస్వి బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్ (21 సిక్సర్లు, ఇంగ్లండ్), రిషబ్ పంత్ (21 సిక్సర్లు, ఇంగ్లండ్) పేర్లు కూడా ఉన్నాయి. ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా ఇప్పుడు యశస్వి రికార్డు సృష్టించాడు. అతను రోహిత్ శర్మ (19), షుభ్‌మాన్ హెట్మెయర్ (15), బెన్ స్టోక్స్ (15)లను విడిచిపెట్టాడు.ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో 23 సిక్సర్లతో, తమ టెస్ట్ క్రికెట్ కెరీర్‌లో చాలా మంది భారతీయ క్రికెటర్లు కొట్టిన సిక్సర్ల సంఖ్యను యశస్వి వదిలేశాడు. రవిశాస్త్రి, యువరాజ్ సింగ్, రాహుల్ ద్రవిడ్, మహ్మద్ అజారుద్దీన్, క్రిస్ శ్రీకాంత్, గౌతమ్ గంభీర్, శిఖర్ ధావన్ వంటి దిగ్గజాల కంటే ముందున్నాడు. రాజ్‌కోట్ టెస్టులో యశస్వి ఒక ఇన్నింగ్స్‌లో 12 సిక్సర్లు కొట్టాడు. ఒక టెస్టు ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా ఇది ఉమ్మడి ప్రపంచ రికార్డు. పాకిస్థాన్‌కు చెందిన వసీం అక్రమ్ కూడా ఈ పని చేశాడు.

ఇషాన్ కిషన్-శ్రేయాస్ అయ్యర్‌లకు బీసీసీఐ భారీ షాక్

సీజన్ కోసం బీసిసిఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లకు లోబడి ఉన్న ఆటగాళ్ల జాబితాను మరికొన్ని రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. అయితే, పదేపదే హెచ్చరించినా రంజీ ట్రోఫీ ఆడనందుకు శిక్షగా ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్‌లను ఈ జాబితా నుంచి మినహాయించాలని నిర్ణయించారు. టీమ్ ఇండియా యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్ టైమింగ్ సరిగా లేదని చెప్పొచ్చు. ఈ ఏడాది ప్రారంభంలో దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు దూరమైనప్పటి నుంచి కిషన్ భారత్ తరపున ఆడలేదు. మరోవైపు, ఇంగ్లండ్‌తో జరిగే చివరి మూడు టెస్టు మ్యాచ్‌ల కోసం భారత జట్టు నుంచి అయ్యర్‌ను తొలగించారు. ఇషాన్ కిషన్-శ్రేయాస్ అయ్యర్ దేశవాళీ రెడ్ బాల్ టోర్నమెంట్ ఆడాలని %దీజజ×% ఆదేశించినప్పటికీ, ఇద్దరు బ్యాట్స్‌మెన్ రంజీ ట్రోఫీలో ఆడలేదు. ఇప్పుడు దీనికి ఈ ఇద్దరు భారతీయ స్టార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది.నివేదిక ప్రకారం, 2023-24 సీజన్‌కు సంబంధించి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లకు లోబడి ఉన్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ మరికొద్ది రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. అయితే, పదేపదే హెచ్చరించినా రంజీ ట్రోఫీ ఆడనందుకు శిక్షగా ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్‌లను ఈ జాబితా నుంచి మినహాయించాలని నిర్ణయించారు. అంటే, వీరిద్దరికీ బీసీసీఐ నుంచి వార్షిక వేతనంగా రూ.1 లభించదు."అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్లు 2023-24 సీజన్ కోసం సెంట్రల్ కాంట్రాక్ట్ ఆటగాళ్ల జాబితాను దాదాపుగా ఖరారు చేశారు. దీనిని బీసీసీఐ త్వరలో ప్రకటిస్తుంది. కిషన్, అయ్యర్‌లు జాబితా నుంచి తప్పుకునే అవకాశం ఉంది. వారు దేశవాళీ క్రికెట్ ఆడటం లేదు. బీసీసీఐ ఆదేశించినా పట్టించుకోలేదని తెలుస్తోంది.ఈ సీజన్ రంజీ ట్రోఫీలో ఇషాన్ కిషన్ జార?ండ్ తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఆంధ్రప్రదేశ్‌తో జరిగే ఏకైక రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టులో శ్రేయాస్ అయ్యర్ చోటు దక్కించుకున్నాడు. అయితే, అతను బరోడాతో జరిగిన క్వార్టర్ ఫైనల్‌కు అందుబాటులో లేదు.అలాగే, %చీజూ% స్పోర్ట్స్ సైన్స్ అండ్ మెడిసిన్ హెడ్ నితిన్ పటేల్, అయ్యర్ ఆడటానికి ఫిట్‌గా ఉన్నారని, అయితే అతను కనిపించలేదని తెలిపాడు. అతను ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 ప్రకటన షూటింగ్‌కు హాజరయ్యాడు. దీంతో బీసీసీఐ మండిపడినట్లు తెలుస్తోంది. రాజ్‌కోట్‌లో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య మూడో టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీసీఐ సెక్రటరీ జైషా ఆటగాళ్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. రెడ్ బాల్ క్రికెట్ ఆడాలని, విఫలమైతే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నాడు. దీంతో బీసీసీఐ కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 25-02-2024

కాంగ్రెస్ గూటికి డిప్యూటీ మేయర్ శ్రీలత

బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా

హైదరాబాద్,ఫిబ్రవరి24 : జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి.. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ నాయకులు వరుసగా పార్టీని వీడటం గమనార్హం. ఫిబ్రవరి 13న తార్నాక డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసింది. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌తో అసంతృప్తిగా ఉన్న డిప్యూటీ మేయర్ శ్రీలత రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆ పార్టీలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేతలకు రాజీనామ సమర్పించినట్లు తెలుసుంది. శ్రీలతతో పాటు బీఆర్ఎస్ నాయకులు మరో ఆరు మంది కాంగ్రెస్‌లోకి చేరనునట్లు సమాచారం.లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి బరిలో నిలిచేందుకు శ్రీలత సిద్ధమైనట్లు సమాచారం. అందులో భాగంగానే సికింద్రాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తున్నపట్టికీ.. దీనిపై ఎలాంటి స్పష్టత రాలేదు. భవిష్యత్తులో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, ఆయన కోడలు రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. త్వరలో వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ చేరనున్నట్లు సమాచారం. ఇక ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి సతీమణి వికారాబాద్ జెడ్పీ చైర్మన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ క్రమంలోనే త్వరలో మరింత మంది కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు క్యూ కట్టనున్నారు.

బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందం

బిజెపి నేత లక్ష్మణ్ ఆరోపణ

హైదరాబాద్,ఫిబ్రవరి24 : తెలంగాణ సంపద దోచుకున్న బీఆర్ఎస్ నేతలతో కాంగ్రెస్ ప్రభుత్వం లోపాయికారి ఒప్పందం చేసుకుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శనివారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.... తెర వెనుక కుట్రలు, కుమ్మక్కు రాజకీయాలు బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అలవాటు అయ్యాయని ఆరోపించారు. బీజేపీ చెప్పిందే చేస్తుందని.. ఏ విషయనైనా బహిరంగంగా చెబుతుందని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాళేశ్వరం ప్రాజెక్టు, ధరణిపై సీబీఐతో విచారణ చేయిస్తామని రేవంత్ చెప్పారని.. ఇప్పుడెందుకు కాలయాపన చేస్తున్నారని నిలదీశారు. బీఆర్ఎస్‌తో బీజేపీ ఎప్పటికీ పొత్తు ఉండదని... పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేశారు. గెలిచే గుర్రాలను 17 ఎంపీ స్థానాల్లో నిలపెట్టబోతున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చరిష్మాతో కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

(మొదటిపేజీ తరువాయి)

ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్పా వేరే విషయంపై ఆలోచించదు. కాంగ్రెస్ నేతలు వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో బిజీగా ఉన్నారు. పేద ప్రజల కుమారులు, కుమార్తెల గురించి వారు ఎప్పుడూ ఆలోచించరు. దేశ ప్రజలంతా మోదీ కుటుంబ సభ్యులు.అందుకే దేశ అభివృద్ధి గురించే నేను, మా పార్టీ నేతలు మాట్లాడుతుంటారు. పేదలు, యువత,మహిళాసాధికారతతోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది'అని మోదీ అన్నారు. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం అంటే దాడులా

(మొదటిపేజీ తరువాయి)

ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉంది. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలి. ప్రజలకు సుపరిపాలన అందించే ఉద్దేశ్యం లేదు. ఇలాంటి దాడులను ఖండిస్తున్నాం'అని క్రాంతి మండిపడ్డారు.

బీజేపీ సొంతగా 370 సీట్లు సాధించలేదు

(మొదటిపేజీ తరువాయి)

లక్ష్యం మాత్రమే అని అన్నారు. అయితే, ఇది బీజేపీకి ప్రతిష్టాత్మక లక్ష్యమని చెప్పారు. బీజేపీ సొంతంగా 370 సీట్లు గెలువలేదని అన్నారు.కాగా.. బీజేపీ 370 సీట్ల గెలుపుపై అమిత్ షా ఇటీవల వారి వ్యూహాన్ని ప్రకటించారు. ఆర్టికల్ 370ని తొలగించామని అందుకే తాము 370 సీట్లను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన ఆర్టికల్ 370ని 2019లో కేంద్రం తొలగించింది. భారత రాజ్యాంగం, చట్టాలు నేరుగా ఆ ప్రాంతానికి వర్తించేలా బీజేపీ మార్గం సుగమం చేసింది.

టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీ అధికారి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సహా మొత్తం 563 ఖాళీల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ దరఖాస్తులకు అభ్యర్థులందరూ అప్లికేషన్ ఫీజూ రూ.200 చెల్లించాలి. పరీక్ష ఫీజు కాకుండా రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ దరఖాస్తుదారులందరికీ పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. 26 ఏప్రిల్ 2022 తేదీ నోటిఫికేషన్ నంబర్ 04/2022 కోసం గతంలో దరఖాస్తు చేసిన, ఫీజు చెల్లించిన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్ కోసం మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష 2024 ఎంపిక ప్రక్రియలో మూడు రౌండ్‌లు ఉంటుంది. ఇందులో ప్రీ, మెయిన్స్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ రౌండ్స్ ఉంటాయి. టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో ఒక పేపర్ ఉంటుంది, దీనిలో 150 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తొలగిస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 2.5 గంటలు, ప్రధాన పరీక్ష పేపర్ 3 గంటల పాటు ఉంటుంది.

ఢిల్లీ, గుజరాత్‌లలో ఆప్ కాంగ్రెస్ ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

సైతం కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో సీట్ల పంపకాన్ని ఫైనల్ చేసింది. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ, ఆప్ పొత్తులో భాగంగా పోటీ చేయనున్నాయ. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు రెండు సీట్లను ఆఫర్ చేసింది. ఈ మేరకు ఇరు పార్టీలు అధికారికంగా ప్రకటించాయి. అయితే కాంగ్రెస్, ఆప్ పొత్తుపై పలువురు నేతలు స్పందిస్తున్నారు. తాజాగా అహ్మద్ పటేల్ కూతురు ముంతాజ్ పటేల్ ఎక్స్ ' ట్విటర్' వేదికగా స్పందించారు. 'భారుచా జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ కేడర్‌కు క్షమాపణలు తెలుపుతున్నా. కాంగ్రెస్, ఆప్ పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానం పొందలేకపోయాం. మీ నిరాశను నేను పంచుకుంటాను. మనమంతా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం. 45 ఏళ్ల అహ్మద్ పటేల్ వారసత్వాన్ని వృథా కానివ్వం' అని ఆమె తెలిపారు. గుజరాత్‌లో పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు కేటాయించింది. ఈ క్రమంలో మంతాజ్ ఖాన్ ఆ స్థానంపై ఆశపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంనే ఆమె తన జిల్లా కేడర్‌కు క్షమాపణలు చెప్పినట్లు చర్చ జరుగుతోంది. మరోవైపు.. అహ్మద్ పటేల్ కుమారుడు ఫైసల్ కూడా స్పందించారు. 'నేను మరోసారి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలిసి మాట్లాడుతా. నామినేషన్ వేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. గాంధీ కుటుంబం నా కుటుంబంతో సమానం. భారుచా లోక్‌సభ స్థానానికి సంబంధించి.. అహ్మద్ పటేల్ కుటుంబానికి ఉన్న సెంటిమెంట్‌ను అధిష్టానం అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. 'పార్టీ నిర్ణయంపై కార్యకర్తలు, నేను సంతోషంగా లేము. ఈ నిర్ణయం తీసుకోకూడదని మేము కోరుకున్నాము. కానీ.. కాంగ్రెస్ హైకమాండ్ తీసుకుంది. కావున మేము దాన్ని అనుసరిస్తాం. పార్టీ నిర్ణయాన్ని నేను, కార్యకర్తలం అనుసరిస్తాం?' అని పేర్కొన్నారు.

వచ్చే పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ తిరుగులేని శక్తిగా భారత్

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆశాభావం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 : ఆర్థిక మాంద్యం సమయంలో సైతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలోని ఏకైక దేశం భారతదేశం అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పునర్ఘాటించారు. పొరుగు దేశాలైన చైనా, పాకిస్థాన్, శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన గుర్తు చేశారు. బ్రిటన్, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలదీ అదే పరిస్థితి. అక్కడ కూడా వృద్ధి రేటు నత్త నడకన సాగుతోంది. వచ్చే పదేళ్లలో భారత్ ఆరు నుంచి ఎనిమిది శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి చెందిన దేశంగా అవరించబోతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. వచ్చే 10 ఏళ్లలో భారత్ సాక్ష్యమివ్వనున్న అద్భుతమైన వృద్ధికి అనుగుణంగా వ్యాపార, వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందించుకోవాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్. ముంబయిలో జరిగిన '%జ్% ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ 2023' కార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ, రైసినా డైలాగ్ 2024లో భారతదేశంలో వ్యాపారం చేయవలసిందిగా గ్లోబల్ కంపెనీలను ఆయన ఆహ్వానించారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ల నుండి లబ్ది పొందేందుకు ప్రభుత్వం వారికి అన్ని విధాలా సహాయాన్ని అందజేస్తుందని స్పష్టం చేశారు. భారతదేశాన్ని ప్రపంచానికి బహిరంగ మార్కెట్‌గా అభివర్ణించిన ఆయన ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగంగా సాగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల వల్ల భారత దేశం వేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి పునాది వేయడం జరిగిందన్నారు. రాబోయే ఐదేళ్లలో విద్య, ఆరోగ్యం, సేవ, తయారీ, సాంకేతిక రంగాల అభివృద్ధిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.2027 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని కేంద్ర మంత్రి అశ్విని అంచనా వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగాయన్నారు. గత 9 ఏళ్లలో ఇది 615.73 బిలియన్ డాలర్లకు చేరుకుందని వెల్లడించారు. భారత విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా వేగంగా పెరిగాయన్నారు. ప్రస్తుతం 620.44 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంది. మొత్తంమీద భారతదేశం గ్లోబల్ ఇంజిన్‌కు హబ్‌గా మారే రోజు దగ్గరలోనే ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా భారత్‌పై అంతర్జాతీయ విశ్వాసం అత్యున్నత స్థాయిలో ఉందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ వృద్ధి అంచనా 7 శాతంగా ఉందన్నారు. కానీ వాస్తవానికి, %మీూ% (నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్) ప్రస్తుత సంవత్సరానికి 7.3% చేరుకుందని, అదీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి 7.3%గా ఉంటుందన్నారు.

మేడారం జాతర విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న గ్రామంలోని చిన్న ఆలయంలో ప్రతిష్టించిన సారలమ్మను జాతరలో మొదటి రోజు సాయంత్రం మేడారంలోని గద్దె వద్దకు చేరుస్తారు. మధ్యాహ్నమే కన్నెపల్లికి చేరుకున్న వడ్డెలు రెండు గంటల పాటు పూజలు చేస్తారు. కన్నెపల్లి గ్రామ ఆడపడుచులు హారతులు ఇచ్చి అమ్మవారిని మేడారానికి సాగనంపుతారు. సారలమ్మ గద్దె పైకి రాకముందే ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి నుండి గోవిందరాజులను, పూనుగోండ్ల నుంచి పగిడిద్ద రాజును అటవీ మార్గం మీదుగా కాలినడకన మేడారానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. సారలమ్మ సహా వీరిని తీసుకువచ్చే ముగ్గురు వ్డడెలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం వారి వారి గద్దెలపై ప్రతిష్టింపజేస్తారు. రెండోరోజు సమ్మక్క తల్లి సాయంత్రం గ్దదెపైకి వస్తుంది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గ్దదెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గ్దదెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గ్దదెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వ్డడె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గ్దదెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. గ్దదెలపైకి సమ్మక్క-సారమ్మ వనదేవతలు ఆసీనులైన మూడో రోజు భక్తులు పోటెత్తుతారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అమ్మవార్లను దర్శించుకుంటారు. కానుకలు చెల్లిస్తారు. వన దేవతలను ఆడపడుచులుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, చీరె, సారె, పెడతారు. ఒడిబియ్యం పోస్తారు. తలనీలాలు సమర్పించుకుంటారు. ఎత్తు బంగారం నైవేద్యాలుగా పెడతారు. మేడారం మహాజాతరలో నాలుగోరోజు సమ్మక్కను చిలుకల గుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవింద రాజును కొండాయికి, పగిడిద్ద రాజును పూనుగొండ్లకు కాలనడకన తీసుకెళ్తారు. ఇలా దేవతలు వన ప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల సమయంలో ఈ క్రతువు ముగుస్తుంది. సమ్మక్క చిలుకల గుట్టపైకి, సారలమ్మ కన్నెపెల్లికి తరలివెళ్ళిన తర్వాత భక్తులు తిరుగు పయనమవుతారు. మళ్ళీ రెండేళ్ళపాటు భక్తులు తల్లుల రాక కోసం వేచి చూస్తుంటారు.

సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం

యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల వేగవంతం

రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వైటీపీఎస్ ఉన్నతాధికారులతో మంత్రులు సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి24 : తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తి ప్రారంభించే దిశగా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. వైటీపీఎస్‌లో కీలకమైన ప్రజాభిప్రాయసేకరణ కూడా పూర్తవడంతో పనులు వేగవంతం చేయాలని జెన్‌కో ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో సెప్టెంబరు నాటికి రెండు యూనిట్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్ల పాలెంలో చేపట్టిన యాదాద్రి అల్ట్రా మెగా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్తు కేంద్రం' ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే వైటీపీఎస్ పనుల పురోగతిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. వైటీపీఎస్‌లో ఉన్నతాధికారులతో ముగ్గురు మంత్రులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ప్లాంటులో యూనిట్ల నిర్మాణం ఏ స్థాయిలో ఉంది? బొగ్గును తరలించడానికి రైల్వే ట్రాక్ నిర్మాణం పురోగతి, గతంలో చేసిన పనుల్లో బిల్లుల చెల్లింపులు, రానున్న కాలంలో జరగాల్సిన పనులు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల్లో అక్రమాలు, ఇంకా ఎంత మందికి పరిహారం ఇవ్వాల్సి ఉంది.. తదితర అంశాలపై మంత్రులు జెన్‌కో అధికారులతో సమీక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ పవర్, రెనేవబుల్ ఎనర్జీ వైపు వెళ్తుంటే గత పాలకులు థర్మల్ పవర్ వైపు దృష్టిసారించారనీ మంత్రులు చెప్పారు. పలు కారణాలతో ఇప్పటికే జాప్యం చేయడం మూలంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడిందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్లాంట్ లో ఉన్న స్కిల్ అండ్ స్కిల్డ్ కలిగిన వారికి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్లాంట్ కు అవసరమైన మెటీరియల్ సరఫరా, రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలు శరవేగంగా అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైతే ప్రత్యేక పాలసీ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రీన్ పవర్ ప్రాజెక్టు పూర్తయి అందుబాటులోకి వచ్చేటప్పటికీ యాదాద్రి థర్మల్ స్టేషన్‌లో విద్యుత్ ఉత్పత్తి జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్లాంట్ పనులు చేపట్టిన ప్రభుత్వరంగ సంస్థ బీహెచ్ఈఎల్ తొలి దశ పూర్తి చేయకపోతే సంస్థకు చెడ్డ పేరు వస్తుందని విషయాన్ని ఆ సంస్థ అధికారులు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని భట్టి హెచ్చరించారు.

ఇక రైళ్లలో స్విగ్గీ ఫుడ్ డెలివరీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 : దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ అంటే అతి భారతీయ రైల్వే అని చెప్పక తప్పదు. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. దీని కోసం రైల్వే శాఖ కూడా అన్ని రకాల సదుపాయాలను అందిస్తోంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు సదుపాయాలను మెరుగు పరుస్తోంది. అయితే రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులకు నాణ్యమైన ఫుడ్ అందించేందుకు రైల్వే శాఖ చర్యలు చేపడుతోంది. ఐఆర్‌సిటిసి పోర్టల్ ద్వారా రైలు ప్రయాణికులకు ముందస్తుగా బుక్ చేసుకున్న ఆహారాన్ని డెలివరీ చేసేందుకు స్విగ్గితో ఐఆర్‌సిటిసి ఒప్పందం చేసుకుంది. ప్రస్తుతానికి, బెంగళూరుతో సహా కొన్ని ఎంపిక చేసిన రైల్వే స్టేషన్లలో ఇది అమలు చేయబడుతుంది. ఈ సర్వీసు ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియదు. ప్రీ-ఆర్డర్ చేసిన ఆహారాన్ని (ముందస్తు-ఆర్డర్ చేసిన భోజనం) డెలివరీ కోసం తో చేతులు కలిపినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి తన ఫైలింగ్‌లో సమాచారం ఇచ్చింది. ఐఆర్‌సీటీసీ ఇ-క్యాటరింగ్ పోర్టల్ ద్వారా ప్రీ-బుక్ చేసిన ఆహారాన్ని సరఫరా చేయడానికి, డెలివరీ చేయడానికి బండిల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (స్విగ్గీ ఫుడ్స్)తో ఐఆర్‌సీటీసీ ఒప్పందం చేసుకుంది. తొలి దశలో నాలుగు రైల్వే స్టేషన్లలో ఈ సర్వీసును ప్రారంభించనున్నట్లు ఐఆర్‌సీటీసీ తెలిపింది.

జనసంద్రంగా మేడారం జాతర

అమ్మవార్ల వనప్రవేశంతో దర్శనానికి పోటెత్తిన జనం

ములుగు,ఫిబ్రవరి24 : సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరా జులు శనివారం వన ప్రవేశం చేయను ండడంతో భక్తులు భారీగా తరలివ చ్చారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి గ్దదె ల శుద్ది పక్రియ మొదలై 5 నుంచి 6 గంటల మధ్య జరుగుతుంది.... ఈ కార్యక్రమం అయిపోగానే మేడారం మహాజాతర పూర్తయినట్లు గిరిజన పూజారులు అధికారికంగా ప్రకటిస్తా రు. బుధవారం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు రాకతో మొదలైన మహాజాతర వన ప్రవేశంతో ముగుస్తుంది. సమ్మక్క, సారలమ్మను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి వనప్రవేశం చేయిస్తారు. ఇందుకోసం శనివారం మధ్యాహ్నం నుంచే గద్దెల దగ్గర పూజలు జరుగుతాయి. ఈ క్రమంలో అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. మూడురోజుల్లో కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చారని దేవాదాయశాఖ అధికారులు ప్రకటించారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి గ్దదెలపైకి తీసుకొచ్చిన బుధవారం 20 లక్షల మంది దాకా, సమ్మక్కను తీసుకొచ్చిన గురువారం 30 లక్షల మందికిపైగా, శుక్రవారం 50 లక్ష మందికి పైగా మేడారం వచ్చారని వెల్లడించారు. గురువారం నుంచి మేడారం చుట్టూ రెడ్డిగూడెం, ఊరట్టం, నార్లాపూర్, కన్నెపల్లి ఏరియాలన్నీ పూర్తిగా భక్తులతో నిండిపోయాయి. బుధవారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు మేడారం గ్దదెలు నిమిషం కూడా ఖాళీలేకుండా భక్తులతో నిండిపోయి ఉన్నాయి. ఇలా మూడు రోజుల్లో కలిపి సుమారు కోటి మందికి పైగా మేడారానికి వచ్చారని అధికారులు ప్రకటించారు. మహాజాతరకు శనివారం చివరి రోజు కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డి

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్,ఫిబ్రవరి24 : తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల కోలాహలం కొనసాగుతోంది. తాజాగా ప్రణాళిక సంఘాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డికి స్టేట్ ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని అప్పగించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చోటే దక్కని వారికి నామినేటెడ్ పోస్టులను ఖరారు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. వనపర్తి నియోజకవర్గం నుంచి ముందుగా చిన్నారెడ్డి పేరును ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చే సమయంలో ఆ సీటును మెఘా రెడ్డికి కేటాయించింది. చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు ఇస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అనూహ్యంగా స్టేట్ ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ బాధ్యతల్ని కట్టబెట్టింది కాంగ్రెస్ పార్టీ.మూడు రోజుల క్రితమే ఆర్థిక సంఘాన్ని కూడా నియమించింది సీఎం రేవంత్ సర్కార్. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను ప్రభుత్వం నియమించింది. కమిషన్ సభ్యులుగా ఎం. రమేశ్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, మాలోత్ నెహ్రూ నాయక్‌లను నియమించారు. వీరురెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ఫోకస్

- 100 మంది అభ్యర్థులతో తొలి జాబితా సిద్ధం!
- ఫిబ్రవరి 29 విడుదల చేసేందుకు సన్నాహాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 : కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టాలన్న లక్ష్యంతో సార్వత్రిక